నేటి దినపత్రిక
# సూర్య
17 వ వసంతంలోకి
వైయస్సార్ కడప జిల్లా / అన్నమయ్య జిల్లా
శుక్రవారం 15 డిసెంబర్ 2023 : పేజీలు 11

## విద్యుత్ విలువైనది, వృథా కాకుండా కాపాడుకుందాం: జె.సి



వివరాలు 2లో

# ప్రొద్దుటూరు టిడిపిలో "నాలుగు స్తంభాల" ఆట!









### - ప్రతి ఎలక్షన్ లో ఇదే వరుస!

### - ఎన్నికలు సమీపిస్తున్న ఖరారు కాని అభ్యర్థి

**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్ :** ప్రొద్దుటూరు మొదటి నుండి తెలుగు దేశానికి బలమైన కార్యకర్తలు ఉన్నారు. అయితే ఎవరు నాయకులో, ఎవరు ప్రధాన పగ్గం పట్టుకుంటారో చివరి వరకూ తేలని అయోమయం ఎప్పటిలాగే ఈ ఎన్నికలలో కొనసాగుతోంది. కానీ గతంతో పోలిస్తే ప్రస్తుతం అది కాస్త నాలుగు స్థంబాలాట అయినిల్చుంది. పార్టీఅధిష్టానం ప్రొద్దుటూరు టిడిపి అభ్యర్థిని ఖరారు విషయంలో రాష్ట్ర విభజన అనంతరం ఎప్పుడూ వెనుకంజ వేస్తూనే ఉంది. వైఎస్సార్ కడప జిల్లాలో కీలకమైన ప్రొద్దుటూరు నియోజక వర్గంలో తెలుగు తమ్ముళ్లు నలుగురు పోటీపడుతున్న విషయం అందరికి తెలిసిందే. కానీ ఆ నాలుగు స్తంబాలాటలో ఎవరికి వారు తగ్గేదే లేదంటున్నారు. తమకే టిక్కెట్ అంటూ లేదు తమకే అంటూ ఎవ్వరికి వారు ధీమా వ్యక్తం చేస్తూ బహిరంగంగానే ప్రకటనలు చేస్తున్నారు. తన శక్తికొద్ది కోట్లు ఖర్చుపెడుతూ ప్రజల కు దగ్గర అవ్వాలని రాజ్యసభ సభ్యులు సి.యం. రమేష్ సోదరుడు సురేష్ నాయుడు ఏకంగా ఒక క్యాన్‌టీన్‌ను ఏర్పాటుచేసి, ద్వితీయస్థాయి నాయకులను కూడగడుతూ, ప్రతి రోజు 4 వేల మందికిపైగా ప్రజలకు రుచికర ఉచిత భోజనాన్ని

మిగతా 2లో









## వెయిట్ లిఫ్టింగ్ పోటీలలో ప్రతిభ

**-కాంస్య పథకం సాధించిన మహబూబ్ చాంద్ కు అభినందన**

**-విద్యార్థిని సత్కరించిన డాక్టర్ సలీం భాష**



**కడప మేజర్ న్యూస్:**కోటిరెడ్డి ప్రభుత్వ మహిళా కళాశాలలో బిఎ ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థిని మహబూబ్ చాంద్ సౌత్‌వెస్ట్‌జోన్ వెయిట్ లిఫ్టింగ్ పోటీలలో పాల్గొనిలో కాంస్యపథకం సాధించడం జరిగిందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి. సలీంభాషా తెలిపారు గురువారం కళాశాల ఫిజికల్ ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో కళాశాల అధ్యాపకులు విద్యార్థులు సౌత్ వెస్ట్ జోన్ వెయిట్ లిఫ్టింగ్ లో ప్రతిభ సాధించిన మహబూబ్ చాంద్‌ను ఘనంగా సత్కరించి అభినందించారు మహబూబ్‌చాంద్ జిల్లా స్థాయి లోని వెయిట్ లిఫ్టింగ్ పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి సౌత్ వెస్ట్ జోన్లో నన్నయ ఆదికవి యూనివర్శిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన వెయిట్‌లిఫ్టింగ్ పోటీలలో పాల్గొనడం జరిగిందన్నారు 64 కేజీల కేటగిరిలో బ్రాంజ్ మెడల్ అందించారన్నారు. ఈప్రతిభ పొందిన సందర్భము గా మహబూబ్ చాంద్ కు ప్రభుత్వము తరపున బ్రంజ్ మెడల్ , సర్టిఫికెట్ ను అందజేయడంతో పాటు, ప్రతి నెల పదివేల రూపాయల చొప్పున 10 నెలలపాటు పారితోషికము

మిగతా 2లో

## మదనపల్లిలో ఏసీబీ దాడులు..

**- నేతన్న నేస్తంకు లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్న డీఎస్పీ**



**మదనపల్లి క్రైమ్ మేజర్ న్యూస్ :**అన్నమయ్య జిల్లా మదనపల్లిలో ఏసీబీ దాడులు కలకలం రేపాయి. నేతన్న నేస్తంకు లబ్ధిదారునిచెంత లంచం తీసుకుంటూండగా ఏసీబీ డిఎస్పీ జెస్సి ప్రశాంతికి వెల్ఫేర్ అసిస్టెంట్ కుమార్ రెడ్ హ్యాండెడ్‌గా చిక్కి కటకటాల పాలయ్యాడు. ఎసిబీ డీఎస్పీ కథనం మేరకు.. మదనపల్లె మండలం కోళ్ల బైలు పంచాయతి, సచివాలయం-2లో వెల్ఫేర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న కుమార్ నేతన్న నేస్తం పథకానికి లబ్ధిదారుని చెంత 5000 రూపాయలు లంచంగా డబ్బు డిమాండ్ చేశారు. దీంతో బాధితుడు అన్నమయ్య జిల్లా ఎస్పీ తిరుమలేశ్వర్ రెడ్డిని ఆశ్రాయించాడు. వెంటనే రంగంలోకి దిగిన ఏసీబీ అధికారులు. డి.ఎస్.పి జెస్సి ప్రశాంతి నేతృత్వంలో ముగ్గురు సీఐలు గురువారం మదనపల్లి మండలంలోని కోళ్ల బైలు వన్ మరియు టు సచివాలయాలకు చేరుకుని బాధితుని సాయంతో నేతన్న నేస్తం పథకానికి డబ్బులు డిమాండ్ చేస్తున్న వెల్ఫేర్ అసిస్టెంట్ కుమార్‌పై ఏసీబీ అధికారులు వల పన్నారు. నేతన్న నేస్తం పథకంకు సంబంధించి లంచం తీసుకుంటుండగా వెల్ఫేర్ అసిస్టెంట్ కుమార్ ను రెడ్ హ్యాండెడ్ గా ఎసిబీ అధికారులు పట్టుకున్నట్లు తెలిపారు.

## పెద్దకుడాల ఆర్‌బికేని సందర్శించిన పులివెందుల ఏడిఏ

**లింగాల మేజర్ న్యూస్:** లింగాల మండలంలోని పెద్దగుడాల ఆర్‌బికేని పులివెందుల ఏడిఏ నరసింహ రెడ్డి స్థానిక లింగాల మండల మండల వ్యవసాయ అధికారి రమేష్ తో కలిసి ఆర్ బికేని సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా ఏడిఏ నరసింహారెడ్డి మాట్లాడుతూ ఆర్ బి కే సిబ్బందిని ప్రస్తుతం రబి సీజన్లో అమలవుతున్న వ్యవసాయ పథకాల గురించి అడగడం జరిగింది.అలాగే ఆర్ బి కే రికార్డులను పరిశీలించి తగు సూచనలు సిబ్బందికి సూచించారు. రబీ సీజన్లో సాగు చేస్తున్న ప్రతి పంటను కూడా పంట నమోదు చేయాలని తెలిపారు. పెద్ద కూడలా గ్రామంలో వేరుశనగ పంట నమోదును పరిశీలించారు. అలాగే వేరుశెనగా పంట పూత దశ లో ఉన్నందున ఎకరాకు 200 కేజీల జీపషం 5 సెంటిమీటర్ లోతులో పడేవిదంగా చూసుకోవాలని రైతులకు వివరించారు.రబీలో సాగు చేసిన సెనగ పంటలో సస్యరక్షణ చర్యలు చేపట్టాలని రైతులకు తెలిపారు. అలాగే శనగ పంటలో పురుగు ఉధృతి ఉన్నట్లు గుర్తించడం జరిగింది.ఈ కార్యక్రమంలో రైతు భరోసా కేంద్రం సిబ్బంది చంద్రకళ,మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయంలో నిరంతరం ఆదాయం వచ్చే మోడల్



**లింగాల మేజర్ న్యూస్:** లింగాల మండలంలోని కామసముద్రం గ్రామాలలో పనిచేస్తున్న సాహితీ ఐసీఆర్‌పి 25 సెంట్లులో ఎటిఎం మోడల్ ను బీజామృతంతో విత్తన శుద్ధి చేసి ఘనజీవమృతం వేసి22 రకాలు వెరైట విత్తనాలు పెట్టించడం జరిగింది.వాటిలో విత్తనాలుబెండ, గోరుచిక్కుడు,అలసంద, చిక్కుడు, బీన్స్,కాకరబీర,, గుమ్మడి, సొర,జొన్న, సజ్జ,కొత్తిమీర, పాలకుర, తోట కూర,చుక్క ఆకు,కొయ్యటాకు,ముల్లంగి, బీట్రూట్,క్యారెట్, టమోటా,మిరప, వంగ,అవిసెఇలా అన్ని 22 రకాలు విత్తనాలు పెట్టించడం జరిగింది. మాస్టర్ ట్రైనర్ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ ఈ మాడల్ యొక్క ముఖ్య ఉద్దేశం 15 రోజుల నుండి ఆకుకూరలతో ఆదాయాన్ని పొందవచ్చని రైతుకు నిరంతర ఆదాయం రావడం వల్ల ఎనీ టైం రైతు డబ్బులు వస్తాయి అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్ భాస్కర్ రెడ్డి, యూనిట్ ఇంచార్జ్, జయ నాయక్, రమణయ్య, సాహితీ, యశోద,ఓబయ్య, చంద్రకళ పాల్గొన్నారు.

## ఎం డిఎస్ వాహనాల ద్వారానే బియ్యం పంపిణీ చేయాలి



**పీలేరు మేజర్ న్యూస్:** ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలలో ప్రతినెల ఒకటో తేదీ ఉదయం 6 గంటలకే పెన్షన్ దారుల ఇండ్ల వద్దకే వాలంటీర్లు ఇవ్వాలని. ఎం డిఎస్ వాహనాల ద్వారా బియ్యాలను వారి వారి ఇంట్లో వద్దకే తీసుకువెళ్లి ఇవ్వాలని సంక్షేమ పథకాలలో ప్రధానమైనవి పెన్షన్లు ప్రతినెల చేరుతున్నప్పటికీ ను రేషన్ కార్డుదారులకు బియ్యం మాత్రం చేరడం లేదు. పీలేరు గ్రామ సర్పంచ్ షేక్ జి నత్ షఫీ ను నిలదీశారు. వార్డు బాటలో భాగంగా గురువారం12,13 వార్డులో పారిశుద్ధ్య కార్మికులతో కలిసి వీధులు మురికినీటి కాలువలను శుభ్రం చేస్తుండగా మహిళలు సర్పంచ్ ను నిలదీశారు. స్పందించిన ఆయన వెంటనే తాసిల్దార్ తో చరవాణి ద్వారా మాట్లాడి రెండు రోజులలో ఇంటి వద్దకే బియ్యం వస్తాయని తెలిపారు. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ లో భాగంగా పీలేరు పట్టణంలో స్వచ్ఛ పీలేరు చేయుటకు మురికినీటి కాలువలు శుభ్రపరిచి సున్నపొడిని చెల్లుతున్నామని. దోమల నివారణకు ఫాగింగ్ మిషన్ ద్వారా పొగ పెడుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ ఇంచార్జ్ కార్యదర్శి రెడ్డి ప్రసాద్ రెడ్డి, ఎంపీటీసీ జైపాల్ రెడ్డి, కాకులరం భాస్కర్, మాజీ సర్పంచ్ వాసవి కనక పరమేశ్వరి ఆలయ సంఘం అధ్యక్షుడు కూన సత్యనారాయణ శెట్టి, వైసీపీ యువ నాయకులు జావిద్, వార్డ్ మెంబర్ హబీబ్, నాలుగో సచివాలయం కార్యదర్శి బావాజీ, పాటు సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజల సమస్యలు పరిష్కరించడం తమ లక్ష్యం

## స్కీం బోరుకు మరమ్మత్తులు చేసిన సర్పంచ్ సోమారపు నాగార్జునాచారి

**వీరబల్లి మేజర్ న్యూస్:** ప్రజా సమస్యల పరిష్కారమే తమ లక్ష్యం అని అన్నారు వీరబల్లి మండలం మట్లి గ్రామం సర్పంచ్ సోమారపు నాగార్జునచారి .తోగట పల్లిలో ఇటివలే ప్రజా స్కీం బోరు దెబ్బతినడంతో అక్కడి ప్రజలు నిటి కోసం ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు వారు సర్పంచ్ దృష్టికి తీసుకురావడం జరిగింది .తక్షణమే స్పందించి త్రాగు నీటి బోరుకు మరమ్మత్తులు చేయించి ప్రజల త్రాగు నీటి సమస్యను పరిస్కరించారు సర్పంచ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ మట్లి గ్రామంలో ప్రజలకు ఎల్ల వేళలా అందుబాటులో ఉంటూ ప్రజా సమస్య పరిష్కరించేందుకు తమ వంతు కృషి చేస్తామన్నారు .సమస్య తెలిసిన వెంటనే ఎలాంటి నిర్లక్ష్య దోరిణికి తావులేకుండా వెనువెంటనే ప్రజాసమస్యలు పరిస్కరిస్తున్న సర్పంచ్‌కు గ్రామస్తులు ప్రత్యేకమైనటు వంటి కృతజ్ఞతలు తెలియజేశారు వారి వెంట గ్రామ నాయకులు ముద్దుశెట్టి జనార్ధన, బుజ్జిగాళ్ల మల్లికార్జున, ఉప్పు సుబ్బరామయ్య, కనితి వెంకటరమణ, ఎస్ పిచ్చయ్య చారి, సిబ్యాల కృష్ణయ్య, తదితరులు ఉన్నారు.



## ప్రొద్దుటూరులో టిడిపి “నాలుగు స్తంభాల” ఆట..!

**(మొదటి పేజీ తరువాయి)**అందిస్తున్నారు.సీనియర్ నాయకడు వరాదరాజులరెడ్డి తన అనుచరులతో, అలుపెరగకుండా ప్రజల్లో ఉంటూ, ప్రచారం చేసుకొంటూ పోతున్నారు. ఇక తెలుగు దేశం ఇంచార్జ్ ప్రవీణ్ కుమార్ రెడ్డి ప్రజల్లో తిరుగుతూ, స్థానిక ఎమ్మెల్యే పైన తీవ్ర స్థాయిలో విరుచుకు పడుతూ అడుగులు వేస్తున్నారు. యువగళం లో కూడా ప్రవీణ్ కుమార్ రెడ్డి లోకేష్ కు అతి సన్నిహితంగా మేలుగుతూ వచ్చారు. ఇక లింగారెడ్డి మాత్రం పార్టీలో జిల్లా స్థాయి సీనియర్ నాయకుడుతానే అని, టికెట్ నాకే అని ధీమావ్యక్తం చేస్తున్నారు. ఒకవైపు పార్టీ అధిష్టానం ఎలాచెబితే అలా నడుచుకుంటామని ప్రకటించిన నాయకులు ఆ మాటలు ప్రకటనలకే పరిమితం చేశారు. మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి ఇటీవల తిరిగి పార్టీ కార్యక్రమాలలో పాల్గొంటున్న సందర్భంలో ఇలాంటి మాటలే చెప్పడం జరిగింది. ఆ విషయం ఏమిటో కానీ అంతా తమదే అనే ధోరణిలో వరదరాజులరెడ్డి వయసును లెక్కచేయకుండా బాబుషూరిటీ – భవిషత్తు గ్యారంటీ అనే కార్యక్రమంలో ఎంతో యాక్టివ్‌గా పాల్గొంటున్నారు. ఐదు సార్లు ఎమ్మెల్యేగా గెలిచిన మాజీ ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి , ఆ అనుభవంతో వారంటే ప్రజల్లో పాజిటివ్ ఉంది అంటున్న టీడీపీ నాయకులు. తనకు కానీ, తన కుమారుడికి కానీ టికెట్ వస్తుందుని అంటున్న వరద పలు దఫాలుగా పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడును, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాబు యువగళం పాదయాత్రలో తండ్రి వరదరాజులరెడ్డితో పాటు తనయుడు యువనేత నంద్యాల కొండారెడ్డి కలిసి టిక్కెట్ విషయంపై పలు ధపాలు చర్చిస్తూ వచ్చారు. అలాగే అధినేత చంద్రబాబు గెలుపు గుర్రాలకే ఈ ధపా టిక్కెట్ ఉంటుంది అని అంటూ వస్తున్నారు. ఆ కోవలో తనకే ప్రజల్లో మంచి మార్కులు ఉన్నాయని వరద అంటున్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో వైకాపా నాయకుల అవినీతి, అక్రమాలు భారీ స్థాయిలో ఉన్నాయని, అంతేకాక సిఎం జగన్ పాలనను అటు ప్రజలు, ఇటు అధికారుల్లో ఉన్న వ్యతిరేకత అధికంగా ఉందని దానిని తమ వైపు తిప్పుకోవడం జరుగుతోందని వరద ధీమాగా చెబుతున్నారు. సి. యం. సురేష్ నాయుడు ఇప్పటికే ప్రొద్దుటూరు పట్టణంలో తిష్టవేసి పేద ప్రజలకు అన్నదానం చేస్తూ, బాబు సలహా మేరకు అన్న క్యాంటిన్ ప్రారంభించి కోట్ల రూపాయలు ఖర్చు పెడుతూ, పేద ప్రజల ఆకలి తిరుస్తున్నారు . పట్టణంలో అన్నదాన కార్యక్రమంలో ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్ రెడ్డితో పోటీ పడతూ పేద ప్రజల గుండెల్లో గూడు కట్టుకున్నారు. ఎమ్మెల్యే టికెట్ నాకే వస్తుందని ఆయన తమ ధీమాను వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే పట్టణంలో నాయకత్వం ను బలోపేతం చేస్తూ ముందుకు వెళుతున్నారు. మరి చాప కింద నీరులా అంతర్గత రాజకీయం చేస్తూ, ముందు టికెట్ ఇచ్చిన వారికే ప్రాధాన్యత ఉంటుందని, ఎమ్మెల్యే టికెట్ తనకే కేటాయిస్తారని మాజీ ఎమ్మెల్యే మల్లెల లింగా రెడ్డి అంటున్నారు. తెలుగు దేశం పార్టీ పార్లమెంటు అధ్యక్షుడు గా పనిచేస్తూ ఇటు నియోజకవర్గంపై, అటు జిల్లా పార్టీ నాయకత్వంపై పట్టుసాధిస్తున్నానని ఆయన బహిరంగంగా ప్రకటించడం జరుగుతోంది. పట్టణంలో ఉక్కు ప్రవీణ్ గా పేరు పొందిన జివి ప్రవీణ్ కుమార్ రెడ్డి ఉక్కు ఉద్యమంలో ముందున్న నాయకుడు.ఉక్కు ఉద్యమం నుంచి వచ్చిన నాయకుడు, ఎంతలా అంటే ఆయన పేరే ఉక్కు ప్రవీణ్ అనే అంతలా ఉంది. ప్రస్తుతం ప్రవీణ్ ప్రొద్దుటూరు ఇంచార్జ్ గా కొనసాగుతున్నారు. ఇటీవలే ప్రవీణ్ మీద కేసులు వచ్చాయి, ఒక సందర్భంలో నారా లోకేష్ ఎన్ని కేసులు పెట్టించుకుంటే అంత విలువ ఉంటుంది అని చెప్పడం చూస్తే, ఆ కోవలోకి ప్రవీణ్ వస్తారు. అయితే ప్రవీణ్ మాత్రం ఎమ్మెల్యే టికెట్ నాకే వస్తుందని నమ్మకంతో ఉన్నారు. అంతేకాకుండా జిల్లా నాయకుల్లో కూడా తననాయకత్వం పట్ల ఆకర్షితులవు తున్నారని ప్రవీణ్‌ధీమా. ఎమ్మెల్యే టికెట్ ప్రవీణ్‌కి ఇస్తే, రాచమల్లు ప్రసాదరెడ్డి ముందర గెలవలేకపోవచ్చు అని కొందరు టీడీపీ నాయకులు అనుకుంటున్నారు.అయితే, సీనియర్ రాయకీయ ధురందరుడు, సమీప బంధవు అయిన వీరశివా రెడ్డి కూడా ప్రవీణ్ కు రాజకీయాల్లో అండగా ఉంటూవస్తున్నారు. ఆయన అనుభవం, ఎలక్షనీరింగ్ ప్రవీణ్ కు ఉపయోగ పడుతుందని భావిస్తున్నారు. కాగా, తెలంగాణ రాజకీయాల్లో బాగా చురుగ్గాఉంటూ, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అత్యంత సన్నిహితలలో ఒకరు వరదరా జులరెడ్డికి స్వయాన అన్న కుమారుడు అవుతారు. ప్రొద్దుటూరు కు టికెట్ విషయంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభావం కూడా తెలుగుదేశం అధిష్టానంపైన ఉంటుందని ఊహాగానాలు ఊపంధు కున్నాయి. కాగా.తెలుగు దేశంలో కీలక పాత్ర పోషించే సి. యం రమేష్ ప్రస్తుతం బి.జె.పి.లో ఉన్నప్పటికీ, తెలుగుదేశంలో తనకీలక పాత్రను కోల్పో లేదు. ఇటీవల బి.టెక్.రవి అరెస్టు, కిడ్నాప్ ఉదంతంలో సి.యం. రమేష్ చాలా ఘాటుగా పోలీసులను విమర్శించిన విషయం పాఠకులకు తెలిసిందే. అటు బి.జె.పి.లో ఇటు తెలుగు దేశంలో అత్యంత ముఖ్యమైనవ్యక్తి సి.యం.రమేష్‌నాయుడు. ఆయనకు స్వయానా సోదరుడు సి.యం.సురేష్ నాయుడు. ఏనలుగురు కలిసినా, ప్రొద్దుటూరులో తెలుగుదేశం టికెట్ విషయం ప్రస్తావిస్తూనే ఉంటారు. ఏది ఏమైన ప్రొద్దుటూరులో టిడిపి టికెట్ విషయం లో టీడీపీ నాయకుల మధ్య చతుర్మఖం చోటు చేసుకుంది. ఆ నలుగురు తమకే టిక్కెట్, లేదు తమకే టిక్కెట్ దక్కుతుందని ఎవ్వరి ధీమాలో వారు ముందుకు వెళుతున్నారు. నాయకత్వ దృష్టిలో ఇప్పటికే టిక్కెట్ విషయం ఒక కొలిక్కి వచ్చిందని జిల్లానాయకులు అంటున్నారు. అయితే జరగబోయే రోజుల్లో ప్రొద్దుటూరు నియోజక వర్గంలో ఎలాంటి రాజకీయ పరిణామాలు చోటు చేసుకోబోతున్నాయో వేచి చూడాల్సిందే.

## వెయిట్ లిఫ్టింగ్ పోటీలలో ప్రతిభ

**(మొదటి పేజీ తరువాయి)** కూడా ప్రకటించారని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి. సలీం భాషా ఫిజికల్ డైరెక్టర్ మదన్ మోహన్ ఇతర అధ్యాపకులు హర్షం వ్యక్తంచేశారు ఈ సందర్భంగా కళా శాల ప్రిన్సిపల్ నగదు బహుమతిని విద్యార్థినికి అందజేయ డమే కాకుండా శాలువా మెమెంటుతో ఘనంగా సత్కరిం చారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ వెయిట్ లిఫ్టింగ్ పోటీలలో మహిళలు చాలా అరుదుగా పాల్గొంటారని, ఇలాంటి అరుదైన అవకాశాలను తమ కళాశాల విద్యార్థిని చక్కగా వినియోగించుకుని ఉత్తమ ప్రతిభ కనబరిచి మెడల్ ను సాధించడం గొప్ప విషయం అన్నారు మునుముందు మహబూబ్ చాంద్ మరిన్ని పోటీలలో పాల్గొని ఉత్తమ విజయాలను పొందాలని అభినందనలు తెలిపారు. ఈ సన్మాన కార్యక్రమంలో ,యోగి వేమన యూనివర్సిటీ ఎన్ ఎస్ ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎన్. వెంకట్రామి రెడ్డి కళాశాల అధ్యాపకులు డాక్టర్ విజయలక్ష్మి దేవి, డాక్టర్ శచిదేవి,డాక్టర్ కృష్ణవేణి, డాక్టర్ గురు మోహన్ రెడ్డి విద్యార్థులు పాల్గొన్నారు.




## విద్యుత్ విలువైనది, వృధా కాకుండా కాపాడుకుందాం: జె.సి

**రాయచోటి టౌన్, రాయచోటి న్యూస్:** విద్యుత్ చాలా విలువైనదని, దానిని వృధా కాకుండా కాపాడుకుందామని జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ పిలుపునిచ్చారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఇంధన శాఖ ఆధ్వర్యంలో చేపడుతున్న జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాలకు సంబంధించిన పోస్టర్ ను జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ గురువారం ఉదయం తన చాంబర్ నందు విడుదల చేశారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ఇంధన శాఖ ఆధ్వర్యంలో చేపడుతున్న జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాల కార్యక్రమం భవిష్యత్తు తరాలకు వనరులను పరిరక్షించడంలో కీలక పాత్ర పోషిస్తుందన్నారు. ప్రజలకు ఇంధన పొదుపుపై అవగాహన కల్పించేందుకు జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాలను 14 డిసెంబర్ నుంచి 20 డిసెంబర్ వరకు జరుపుతున్నట్లుగా తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజలందరూ ఇంధనాన్ని పొదుపు చేయాలని, విద్యుత్ శాఖ వారు తెలుపుతున్న చిట్కాలు పాటించి విద్యుత్ ఆదా చేయాలని పిలుపునిచ్చారు. ఎస్పీడీసీఎల్ ఈఈ చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ జిల్లా ప్రజలలో విద్యుత్ ఆదా యొక్క అవసరాన్ని, వనరుల పరిరక్షణ గురించి అవగాహన పెంపొందించేందుకు విద్యుత్ పరిరక్షణ వారోత్సవాలను చేపడుతున్నట్లుగా తెలిపారు. ప్రతి ఇంటిలో లైట్లు, ఫ్యాన్లు, ఎలక్ట్రిక్ కుక్కర్, ఏసీ, ఫ్రిడ్జ్, గీజర్, వంటి విద్యుత్ ఉపకరణాలను ఉపయోగించేటప్పుడు విద్యుత్ శాఖ ఇచ్చిన చిట్కాలను పాటించి విద్యుత్తును ఆదా చేయడంతో పాటు విద్యుత్ బిల్లులను తగ్గించుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ తో పాటు ఇంజనీర్ చంద్రశేఖర్ రెడ్డి, ఏడీఈలు, ఏఈలు, పలువురు విద్యుత్ ఉద్యోగులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com



# మద్యం రవాణా కేసులో ముద్దాయిలకి 6 నెలలు జైలు

**చిన్నమండెం మేజర్ న్యూస్:**అక్రమ మద్యం రవాణా కేసులో విచారణ అనంతరం నేరం రుజువు కావడంతో ముద్దాయిలు కోలార్ జిల్లా బంగారుపెట్ కు చెందిన బత్తుల శశిధర్ మరియూ చిన్నమండెం మండలం తూర్పల్లి వండాడి గ్రామానికి చెందిన ఎండ పల్లి సాయి ప్రతాప్ రెడ్డి ఒక్కొక్కరికి 6 నెలలు జైలు శిక్ష మరియూ 200000/- జరిమానా విధిస్తూ గౌరవ రాజశ్రీ కోర్టు జడ్జి గురువారం తీర్పునిచ్చారు. రాయచోటి ఎస్ఇబి ఇన్ స్పెక్టర్ ఎస్ ధీరజ్ రెడ్డి సబ్- ఇన్ స్పెక్టర్ యు థామస్ విన్సెంట్ చిత్తూరు రింగ్ రోడ్డు నందు జరిపిన తనిఖీ లలో కర్నాటక రాష్ట్రం కోలార్ జిల్లా బంగారుపెట్ కు చెందిన బత్తుల శశిధర్ మరియూ చిన్నమండెం మండలం తూర్పల్లి వండాడి గ్రామానికి చెందిన ఎండపల్లిసాయి ప్రతాప్ రెడ్డి అను వారు 17.11.2021 సం.నందు ఆటో లో 336 కర్ణాటక మద్యం బాటిల్స్ ను అక్రమ రవాణా చేస్తుండగా అరెస్టు చేసినారు. సెబ్ స్టేషన్ రాయచోటి వారు అరెస్ట్ చేసి 355/2021గా కేసు నమోదు చేసి దర్యాప్తు చేసి రాజశ్రీ కోర్టు రాయచోటి లో ఇన్స్పెక్టర్ ధీరజ్ రెడ్డి మరియు సబ్ ఇన్స్పెక్టర్ యు థామస్ విన్సెంట్ ఛార్జిషీట్ వేయగా గౌరవనీయులు కోర్టు మేజిస్ట్రేట్ గారు అయిన శారద మేడం ఆధ్వర్యంలో విచారణ జరిపి 14.12.2023 నాడు ఒక్కొక్కరికి 6 నెలలు జైలు శిక్ష మరియూ 200000/- జరిమానా విదించునట్లు తీర్పు వెలువరించడం జరిగినది. ప్రాసిక్యూషన్ తరుపున పబ్లిక్ ప్రాసిక్యూటర్ సుజాత మేడం వాదనలువిని పించటం జరిగినది. జిల్లా ఎస్పీ బి.క్రిష్ణారావు రాయచోటి ఎస్ఇబి ఇన్ స్పెక్టర్ ఎస్ ధీరజ్ రెడ్డి సబ్- ఇన్ స్పెక్టర్ యు థామస్ విన్సెంట్ మరియు ఇతర సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు.

# శ్రీకృష్ణదేవరాయల కాంస్య విగ్రహావిష్కరణకు విచ్చేయండి

**- ఎంపీ మిథున్ రెడ్డిని ఆహ్వానించిన బలిజ జేపీసీ నాయకులు**



**మదనపల్లె,మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా,మదనపల్లి పట్టణం,పుంగనూరు రోడ్డు వై జంక్షన్ నందు ఏర్పాటు చేసిన శ్రీకృష్ణ దేవరాయల కాంస్య విగ్రహా ఆవిష్కరణకు హాజరుకావాలని రాజంపేట పార్లమెంట్ సభ్యులు పి.వి.మిథున్ రెడ్డికి మరియు రాష్ట్ర యువ కాపునాడు అధ్యక్షులు అడపా శేషులకి మదనపల్లి జేఏసీ అధ్యక్షులు మునిరత్నం మరియు మిద్దింటి కిశోర్,కత్తిరాజులు గురువారం ఆహ్వాన పత్రికలను అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ విగ్రహా ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఈనెల 17వ తేదీ (ఆదివారం) అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నామని,ఇందులో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా బలిజ సంఘం నాయకులు,రాజకీయ ప్రముఖులకు ఆహ్వానిస్తున్నామన్నారు.ఇందులో భాగంగా ఎంపీ మిథున్ రెడ్డి,రాష్ట్ర యువ కాపునాడు అధ్యక్షులు అడపా శేషులకి ఆహ్వాన పత్రికలను అందజేశామన్నారు.తమ ఆహ్వానంపై వారు సానుకూలంగా స్పందించి శ్రీకృష్ణదేవరాయల విగ్రహా ఆవిష్కరణ కార్యక్రమానికి హాజరవుతామని హామీ ఇచ్చినట్లు వారు వెల్లడించారు.

# అంగన్ వాడి వర్కర్ల సమ్మెపై ప్రభుత్వం వెంటనే స్పందించాలి



**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్ :** అంగన్ వాడి వర్కర్ల సమ్మెపై ప్రభుత్వం వెంటనే స్పందించాలని మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి తెలిపారు. గురువారం స్థానిక నెహ్రూ రోడ్డు లోని ఆయన కార్యాలయంలో మాట్లాడుతూ అంగన్ వాడి వర్కర్ల సమ్మెపై ప్రభుత్వం వెంటనే స్పందించి, వారి డిమాండ్లను నెరవేర్చాలన్నారు. ఇప్పటి ప్రభుత్వం స్పందించకపోతే తెలుగుదేశం ప్రభుత్వం వచ్చాక వారిడిమాండ్లను న్యాయబద్దంగా నెరవేర్చుతామని వివరించారు. ప్రొద్దుటూరు వన్‌టౌన్ సబ్ఇన్స్పెక్టర్ హైమావతిపై దాడిచేసిన వ్యక్తులను పోలీసులు పెట్టుకోకపోవడం దారుణమైన చర్య అన్నారు. పోలీస్ అధికారిపైనే దాడులు జరిగితే ఉన్నతస్థాయి పోలీస్ అధికారి స్పందించకోవడం పోలీసు వ్యవస్థకే సిగ్గుచేటు అన్నారు. దాడిజరిగిన అధికారి హైమావతి ఇలాంటి వారి దగ్గర పనిచేయడం కంటే లూప్ లైన్ లేదా రైల్వే డిపార్టుమెంటుకు బదిలీచేసుకొని ప్రశాంతంగా విధులు నిర్వహించుకోవచ్చన్నారు. సమావేశంలో పురపాలక మాజీ వైస్ చైర్మన్ చౌడం వెంకటకొండయ్య, మాజీ కౌన్సిలర్ వద్ది బాలుడు పాల్గొన్నారు.

# 19న జిల్లాస్థాయి సైన్స్ ఫెయిర్



**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్ :** చాపాడు మండలం పల్లవోలు గ్రామంలోని ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్లో ఈనెల 19వ తేదీన జిల్లాస్థాయి సైన్స్ ఫెయిర్ జరపడానికి సన్నాహక సమావేశం గురువారం ప్రొద్దుటూరు ఉప విద్యాశాఖ అధికారి జి కృష్ణప్ప అధ్యక్షతన ఉపవిద్యాశాఖ అధికారి కార్యాలయంలో జరిగింది. ముఖ్య అతిథిగా కడప విద్యాశాఖ అధికారి జి రాజగోపాల్ రెడ్డి హాజరయ్యారు. దీనికి సంబంధించి ఎంఈఓలు హెడ్మాస్టర్లు మరియు స్కూల్ అసిస్టెంట్లతో ఏర్పాటు చేసిన సన్నాహక కమిటీలలో వారి వారి విభాగాలలో పని విభజన చేయడంతో పాటు ఆయా కమిటీల వారు సైన్స్ ఫెయిర్ ను చక్కగా నిర్వహించడానికి పలు సూచనలు నిర్ణయాలు తీసుకున్నారు. ఉపవిద్యాశాఖ అధికారులు మాట్లాడుతూ అన్ని రకముల ప్రభుత్వ పాఠశాల నుండి 8,9, 10 వ తరగతుల విద్యార్థులు హాజరై వ్యక్తిగత, గ్రూపు మరియు ఉపాధ్యాయ విభాగాలలో ముందుగా తెలియచేసిన 8 అంశాలపై పోటీల నిర్వహించబడతాయి ప్రతిమండలం నుంచి మూడు విభాగాలలో ఈనెల 19న ఉదయం 9 గంటలకు స్థానిక ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్ నందు విభాగానికి ఒకటిచొప్పున 36మండలాల నుండి 108 ప్రదర్శనలు ప్రదర్శించబడతాయని తెలిపారు.

# భార్యను హత్య చేసిన భర్త

**-హత్యకు కారణం వ్యసనాలు వివాహేతర సంబంధమే !**

**-సంఘటన స్థలాన్ని పరిశీలించిన సీఐ**





**పులివెందుల మేజర్ న్యూస్:** పులివెందుల పట్టణంలోని జెండా మాను వీధిలో నివాసం ఉంటున్న బైరి వసుంధర(30) సంవత్సరాలు అలియాస్ జానకి నీ ఆమె భర్త బైరి బాలవాసు గురువారం హత్య చేయడం జరిగింది. మృతురాలి తండ్రిఈశ్వరయ్య వివరాల మేరకు 13వ సంవత్సరాల కిందట పొద్దుటూరు డ్రైవర్స్ కాలనీలో నివాసముంటున్న కానిస్టేబుల్ ఉద్యోగం లో పనిచేస్తున్న బాల వాసు అనే వ్యక్తికి నా బిడ్డను ఇచ్చి పెళ్లి చేయడం జరిగిందని. పెళ్లయినాక కొన్ని సంవత్సరాల నుంచి అస్తమానం మద్యానికి బానిసై మా కూతురుని కొడుతూ, అంతేకాకుండా కడపలో ఒక మహిళను అక్రమ సంబంధం పెట్టుకోవడం జరిగిందని దీనికి సంబంధించి మేము పెద్ద మనసుతో మాట్లాడి ఇక నుంచి బాగా ఉంటూ మా కూతుర్ని చూసుకోవాలి చెప్పడం జరిగిందని. ఇటీవల కాలంలోనే మా బిడ్డ పులివెందులలోని సంసారం పెట్టిందని కానీ అతను మారలేదని అస్తమానం మళ్ళీ తాగుతూ కొడుతూ ఉండేవాడిని పేర్కొన్నారు. ఈరోజు మా బంధువులకు ఫోన్ చేసి గొంతు నులిపి చంపేశానని చెప్పడంతో మేము వెంటనే పోలీస్ స్టేషన్‌కివెళ్లి అక్కడ పోలీసులు తీసుకుని వెళ్లి చూడగా మా బిడ్డ బాత్రూం లో చనిపోయిపడి ఉండిందని, ఈ హత్యలో అతని కుటుంబ సభ్యులు ప్రోత్సాహం ఉంటుందని, మాకు న్యాయం జరిగేలా చూడాలని, నా బిడ్డకు కొడుకు కూతురు ఉన్నారని మీరు చిన్నారిని అడిగినా కూడా అతని తండ్రి ఎంత దుర్మార్గు డు, నీచమైన వ్యక్తి అని కూడా చెప్తారని ఇలాంటి వారిపై కఠినమైన చర్యలు తీసుకొని తగిని చెప్పాలని వారు పోలీసులు వేడుకున్నారు. సంఘన స్థలానికి అర్బన్ సీఐ రాజు, ఎస్సై అరుణ్ రెడ్డి లు అక్కడికి వెళ్లి పరిశీలించారు. వారి తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# భూ హక్కుల చట్టం కాదది భూకబ్జాల చట్టం




**లక్కిరెడ్డిపల్లి మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇటీవల తీసుకొచ్చిన భూ హక్కుల చట్టం భూకబ్జాదారులు చట్టబద్ధంగా పేదల భూములను కబ్జాలు చేసుకోవడానికి ఉపయోగపడుతుంది తప్ప సామాన్యులకు ఎటువంటి ఉపయోగం లేదని లక్కిరెడ్డిపల్లి బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎం.ఎల్ రామచంద్రారెడ్డి, కార్యదర్శి చెన్న కృష్ణయ్య అన్నారు.భారత న్యాయవాదుల సంఘం రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు కడప,అన్నమయ్య జిల్లాల వర్కింగ్ ప్రెసిడెంట్ టి.ఈశ్వర్ నేతృత్వంలో గురువారం లక్కిరెడ్డిపల్లి జూనియర్ సివిల్ జడ్జి కోర్టు మెయిన్ గేటు వద్ద నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీవో నెంబర్ 512 రద్దు చేయాలని, కోర్టులను అవమానించే ఆక్ట్ 27/ 23 నీ అమలు చేయడం ఆపాలని న్యాయవ్యవస్థను అదుపు ఆజ్ఞల్లో పెట్టుకునే విధంగా తయారుచేసిన ఈభూహక్కుల చట్టాన్ని తక్షణం రద్దు చేయాలని న్యాయవాదులు నినాదాలు చేశారు.ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎంఎల్ రామచంద్రారెడ్డి మాట్లాడుతూ ఆస్తుల వివాదాలపై హక్కును నిర్ణయించే అధికారం రెవెన్యూ అధికారులకు ఇవ్వడం సరైన పద్ధతి కాదని ఇది రాజ్యాంగ విరుద్ధమైన చర్యని ఆయన అన్నారు.రెవెన్యూ అధికారు లకు ఆస్తులు వివాదాల హక్కును నిర్ణయించే అధికారం లేదని గతంలో అనేక రకాలుగా సుప్రీంకోర్టు చెప్పిందని మన రాష్ట్ర ప్రభుత్వం ఇలాంటి చట్టాన్ని తీసుకురావడం ప్రతి ఒక్కరు వ్యతిరేకించాలని ఆయన అన్నారు.సీనియర్ న్యాయవాది చెన్న కృష్ణయ్య మాట్లాడుతూ బ్రిటిష్ కాలం నుంచి కూడా రెవెన్యూ కోర్టులు ఇచ్చే తీర్పులను న్యాయవ్యవస్థ గౌరవిస్తూనే ఉందని అయితే ప్రస్తుతం న్యాయవ్యవస్థ ను అగౌరవపరిచే విధంగా భూ హక్కుల చట్టం ఉందని ఎటువంటి పరిస్థితుల్లో ఈ చట్టాన్ని అమలు చేయడానికి వీలు లేదని అన్నారు. ఏజీపీ బాలాజీ రెడ్డి మాట్లాడుతూ ఈ చట్టం అమలులోనికి వస్తే ప్రజల మధ్య వివాదాలు పెరిగి ఒకరిని ఒకరు చంపుకునే పరిస్థితి వస్తుందని ఈ పరిస్థితి రాకుండా మనందరం కృషి చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పౌర హక్కుల సంఘం న్యాయవాది రవిశంకర్, టీవీ రమణ, వి. రాజ్ కుమార్ సుబ్బరాయుడు కక్షిదారులు రెడ్డి శివశంకర్ వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు

# గట్టుమీద పల్లెలో కబ్జాల పరంపర

**-అందరి చూపు ఆ గ్రామం పైన లక్షల్లో పలుకుతున్న సెంటు స్థలం**

**చిట్వేలి మేజర్ న్యూస్:**అన్నమయ్య జిల్లా చిట్వేలు మండలం తిమ్మాయపాలెం పంచాయతీ గట్టుమీద పల్లి చిట్వేలి గ్రామ పరిధి సమీపాన ఉండడంతో భూ అక్రమ దారులకు అడ్డాగా మారింది. సెంట్ విలువ లక్షల్లో ఉండడంతో ఉచితంగా కోట్లు సంపాదించవచ్చని కొంతమంది అదును చూసి యంత్రాలతో ఎకరాల మేర చదును చేస్తున్నారు. గడిచిన రెండు రోజులు క్రితం చిట్వేలు గ్రామానికి చెందిన ఓ వ్యక్తి జెసిపి యంత్రాన్ని నిలిపి ఎకరామేరా చదును చేసినట్లు వినికిడి. వంకలు వాగులు, కబ్జాలకు గురి అవుతున్నప్పటికీ అటు సాగునీటిపారుదల శాఖ వారు గానీ ఇటు రెవెన్యూ శాఖ వారు గానీ వాటిపైన తక్షణమే స్పందించడం లేదని విమర్శలు వస్తున్నాయి అంబేద్కర్ సర్కిల్ పరిసర ప్రాంతాల్లో కానీ ఎల్లమ్మ రాజ చెరువు సాగునీటి కాలువలో కబ్జా కు గురి అయిన మాట వాస్తవం కాదా అని ప్రజలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు భూ కబ్జాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటే వేరొకరు కబ్జా చేసుకునే దానికి భయపడేవారు నామమాత్రపుచర్ల వల్ల స్టార్ రీతిన వ్యవహరిస్తున్నారని ప్రజల్లో గుసగుసలు వినిపిస్తున్నాయి మండల స్థాయి రెవిన్యూ అధికారులతో లోపాయికార ఒప్పందాలను కుదుర్చుకుని పలువురు ఆక్రమణకు దిగుతున్నారా..?? అన్న అనుమానాలు మండల ప్రజలు వ్యక్తం చేస్తున్నారు.వికలాంగులు, వితంతువులు దశాబ్దాల నుంచి గట్టుమీద పల్లి లో ఇంటి పట్టాలు పొంది, స్థలాన్ని కేటాయించక.. జిల్లా అధికారులకు పలు మార్లు వినతి పత్రం అందిస్తూ కార్యాలయాలు చుట్టూ ప్రదక్షిణలు చేస్తూ విసిగి వేసారిన వైనం ఇక్కడ ఉంది. కాగా ఆక్రమణకు గురవుతున్న విషయాన్ని తెలుసుకొని సదరు గ్రామ రెవెన్యూ అధికారి అడ్డుకోబోగా రాష్ట్రస్థాయి నాయకుడిని అని చెప్పుకుంటూ గ్రామస్థాయి ప్రజాప్రతినిధి అధికారితో వాదించారని, చేతనైతే కేసులు పెట్టుకోమని దురుసుగా ప్రవర్తించారని పలువురు అంటున్నారు. ఇంత జరిగినా చర్యలు చేపట్టాల్సిన అధికారులు ఈ విషయాన్ని గోప్యంగా దాచడంపై మండల ప్రజల నుంచి సర్వత్రా విమర్శలు వినబడుతున్నాయి.ఈ విషయంపై తాసిల్దార్ శిరీష స్పందిస్తూ ఆక్రమణ జరిగిన మాట వాస్తవమేనని ఉన్నతాధికారులకు నివేదిస్తూ సూచిక బోర్డు ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఇప్పటికైనా ఉన్నత అధికారులు ఆక్రమాలు నిరోధించి ఇల్లు లేని పేదలకు న్యాయం చేయాలని బాధితులు కోరుతున్నారు.



# పంచాయతీ నిధులను పక్కదోవ పట్టిస్తున్న వైకాపా ప్రభుత్వం

**- మాజీ ఎమ్మెల్యే దొమ్మలపాటి రమేష్ ఆరోపణలు**



**మదనపల్లె,మేజర్ న్యూస్ :** సర్పంచులు,స్థానిక సంస్థల సభ్యులను పక్కన పెట్టి జగన్ ప్రభుత్వం ప్రజలకు,రాష్ట్రాభివృద్ధికి తీరని అన్యాయం చేస్తోందని తెలుగుదేశం పార్టీ మదనపల్లి నియోజకవర్గం ఇంచార్జి మాజీ ఎమ్మెల్యే దొమ్మలపాటి రమేష్ ఆరోపించారు.గురువారం మదనపల్లి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పార్టీ సర్పంచులు,స్థానిక సంస్థల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ ప్రస్తుత వైసీపీ పాలనలో ప్రజలే కాదు,స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులు పడుతున్న ఇబ్బందులు తెలుసు కోవడానికే ఈ కార్యక్రమం ఏర్పాటు చేయటం జరిగిందన్నారు.టిడిపి పాలనలో చంద్రబాబు నాయుడు రాష్ట్రాభివృద్ధిలో తొలి ప్రాధాన్యతగా గ్రామాల అభివృద్ధికి పెద్దపీట వేస్తూ పంచాయతీ రాజ్ నిధులను సర్పంచులకే కేటాయించి అభివృద్ధి పనులను చేయడం జరిగిందని వెల్లడించారు.వైకాపా ప్రభుత్వం పంచాయతీ రాజ్ నిధులను పక్కదారి పట్టిస్తూ గ్రామాల అభివృద్ధిని పక్కన పెట్టిందని మండిపడ్డారు.ప్రస్తుతం గ్రామ పంచాయతీ సర్పంచుల పరిస్థితి ప్రజా సమస్యలు పరిష్కరించలేక ముందు నుయ్య వెనక గొయ్యి అన్న చందంగా మారిందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ పంచాయతీ రాజ్ ఛాంబర్ ఉపాధ్యక్షులు సింగం శెట్టి సుబ్బరామయ్య,పంచాయతీ రాజ్ ఛాంబర్ కార్యదర్శి మల్లికార్జున గౌడ్,పంచాయతీ రాజ్ మెంబర్లు,రామసముద్రం సర్పంచ్ కవిత,సర్పంచులు ప్రభాకర్,ఇంజం వెంకటరమణ,మలప్ప మరియు మాజీ సర్పంచులు,ఎంపీటీసీలు,జెడ్పీటీసీలు,సంస్థాగత సభ్యులు పాల్గొన్నారు.

# శ్రీసాయి ఇంజనీరింగ్ కళాశాలలో భగవద్గీత శ్లోక కంఠస్త పోటీలు

**రాయచోటి టౌన్, మేజర్ న్యూస్:** నమోవెంకటేశాయ, తిరుమల తిరుపతి దేవస్థానంలు, హిందూ ధర్మ ప్రచార పరిషత్, అన్నమయ్య జిల్లా శాఖ ఆధ్వర్యంలో గీతా జయంతిని పురస్కరించుకుని17-12-2023 తేదీ ఆదివారం ఉదయం తొమ్మిది గంటల నుండి శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో గీత శ్లోక కంఠస్థ పోటీలు నిర్వహించడం జరుగుతుంది. 6,7 తరగతులు జూనియర్ విభాగంగా, 8, 9 తరగతులు సీనియర్ విభాగంగా, భగవద్గీత మూడవ అధ్యాయం కర్మయోగంపై పోటీలు నిర్వహించడం జరుగుతుంది. అలాగే సంపూర్ణ భగవద్గీత 700 శ్లోకాలు పైన 18 సంవత్సరాల లోపు వారి జూనియర్ విభాగంగా, 19 నుంచి సీనియర్ విభాగంగా పోటీలు నిర్వహించడం జరుగుతుంది. ఈ పోటీలలో గెలుపొందిన అన్ని విభాగాలలోని వారికి ప్రథమ, ద్వితీయ, తృతీయ, బహుమతులుగా రూ. 1000, 750, 500 రూపాయలను ఇవ్వడం జరుగుతుంది. అలాగే తిరుమల తిరుపతి దేవస్థానం వారి ప్రశంసా పత్రం, ఉచిత పుస్తక ప్రసాదం అందివ్వడం జరుగుతుంది. కనుక అన్నమయ్య జిల్లాలో ఉన్నటువంటి అన్ని పాఠశాల విద్యార్థిని విద్యార్థులు, ఉపాధ్యాయులు, పాఠశాల యాజమాన్యాలు, ధార్మిక సంస్థలు, తల్లిదండ్రులు ఈ కార్యక్రమంలో ఎక్కువ సంఖ్యలోవిద్యార్థులు పాల్గొని శ్రీకృష్ణ పరమాత్మ యొక్క అనుగ్రహానికి పాత్రులు కావలసినదిగా టి.టి.డి. హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి జిల్లా ప్రోగ్రాం అసిస్టెంట్ గోపి బాబు తెలిపారు.మరెన్ని వివరాలకు 9110779066, 9000077454 నెంబర్లకు ఫోన్ చేయవలెనని కళాశాల సిబ్బంది తెలిపారు.

# కలెక్టర్ వారూ రామయ్య పాలెం రహదారికి మోక్షం ఎప్పుడు?

**రైల్వే కోడూరు మేజర్ న్యూస్:** రైల్వే కోడూరు మండలంలోని అనంతరాజుపేట పరిధిలో నారాయణరాజుపోడు ఎస్టీ కాలనీ రామయ్య పాలెం రహదారికి మోక్షం ఎప్పుడు లభిస్తుందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.డిసెంబరు ఐదవ తారీఖున వర్షపాతం వల్ల వరద దాటికి రోడ్డు కొట్టుకు పోవడంతో స్థానికులు విద్యార్థులు చిన్నారులు పాదచారులు, వాహనదారులు చాలా ఇక్కట్లకు గురైపోతున్నారు.ఈ వర్షం వచ్చి పది రోజులు గడుస్తున్నా, ఎవరూ పట్టించుకున్న పాపాన పోలేదు. ముఖ్యంగా స్కూళ్లకు కాలేజీలకు విద్యార్థినీ విద్యార్థులు కాగా వ్యవసాయానికి సంబంధించిన వారు రోడ్డు దాటి అటు వైపు పోలేక చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కాంట్రాక్టర్లు ప్రతి సంవత్సరం తూతూ మంత్రంగా చేసి, బిల్లులు చేసుకుంటున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇక్కడ పంచాయతీలో అధికారులు సచివాలయ వ్యవస్థ,రాజకీయ నాయకులు వున్న ఎవరూ పట్టించుకున్న నాథుడే లేదని స్థానిక ప్రజలు వాపోతున్నారు.



# శ్రీ కోదండ రామస్వామివారి మూలవిగ్రహ ప్రతిష్ఠ

**ములకలచెరువు,మేజర్ న్యూస్:** ములకలచెరువు మండలంలోని కోనేటివారిపల్లిలో నూతనముగా నిర్మించిన శ్రీకోదండ రామస్వామి వారి మూల విగ్రహప్రతిష్ఠ, మహాకుంభాభిషేకం స్వస్తిశ్రీ శోభకృత్ నామ సం? మార్గశిర శుద్ధ తదియ శుక్రవారం నుండి శుద్ధ పంచమి ఆదివారం వరకు త్రిదిన సంకల్ప పూర్వకముగా కార్యక్రమము జరుగును. శుక్రవారం ఉదయం గణపతిపూజ, స్వస్తివాచనము, మృత్సంగ్రహణం, గంగపూజ, నాందీ, పంచగవ్యమేళనము, ఋత్విగ్వ రణము, రక్షాబంధనము, షోడశస్థంభ మంటపపూజ, యాగశాల ప్రవేశము, కలశస్థాపనము, ప్రాధాన దేవతారాధన, నైవేద్యము, మహామంగళహారతి, తీర్థప్రసాద వినియోగము. సాయంత్రం అంకురా ర్పణ, మూల విగ్రహ మెరవణితో యాగశాల ప్రవేశం, మూలమంత్ర జపములు, అగ్నిప్రతిష్ఠాపన, శ్రీ మహాగణపతి హెూమము, రుద్రహెూమము నైవేద్యము, మహామంగళహారతి, తీర్థ ప్రసాద వినియోగము.ఉదయం సుప్రభాతం, ఉషఃకాలపూజ, శ్రీ మూలమంత్ర జపములు, జలాధివాసం, క్షీరాధివాసం, హెూమములు, ధ్వజ స్థాపన శిఖర స్థాపన, నైవేదయం, నవగ్రహ హెూమం, మహామంగళ హారతి తీర్థ ప్రసాదం, శనివారం సాయంత్రం ప్రాదోషకాళపూజ, మహాలక్ష్మీహెూమము, మూలమంత్రజపములు, మహాస్నపనము, ధాన్యాధివాసము, వస్త్ర-కుశ-గంధ పుష్ప సువర్ణ, శయ్యాధివాసము, మహామంగళ హారతి తీర్థ ప్రసాద వనియోగము. ఆదివారం సూర్యోదయాత్పూర్వం: సుప్రభాతం, ఉషఃకాలపూజ తదుపరి 5-00-6-00 గం౹౹ మధ్య శుభ ధనుర్ లగ్నమందు శ్రీ స్వామివారి మూల



విగ్రహ ప్రతిష్ఠ, కళాన్యాస హెూమము, హెూమము, నేత్రోన్మీళనము, ప్రాణప్రతిష్ఠ, గోదర్శనము, జ్వాలాదర్శనము, అజ్య ప్రాశనము, కూష్మాండబలి, బలిహరణము, మహాకుంభాభిషేకము, పూర్ణాహుతి, మహానైవేద్యము, నీరాజనము, మంత్రపుష్పము, శ్రీ స్వామివారి కళ్యాణము మహామంగళహారతి, తీర్థ ప్రసాదవినియోగము. ఋత్విక్ ఆచార్య సన్మానం సంభావణ తదుపరి అన్నదానము రాత్రికి పండరిభజన జరుగును. కార్యక్రమంలో పురోహితులు శ్రీ కాంతం లక్ష్మినారాయణశర్మ శ్రీ కాంతం చంద్రశేఖర శర్మ, ఆలయ ధర్మకర్తలు కోనేటిఆదినారాయణ, కొండ నరేంద్ర, గ్రామ ప్రజలు అలయ ధర్మకర్తలు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలతో అభివృద్ధి సాధ్యం : ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి

**జమ్మలమడుగు మేజర్ న్యూస్:** నియోజకవర్గ పరిధిలోని మైలవరం మండలంలో జగనన్న ప్రవేశపెట్టిన పథకాలను ప్రతి ఒక్కరూ సద్విని చేసుకోవాలని అన్నారు గురువారం మైలవరం మండల పరిధిలో ఈ రోజు సాయంత్రం మైలవరం మండల పరిధిలో ఆంధ్రప్రదేశ్ కి జగనే ఎందుకు కావాలంటే “ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే డాక్టర్ మూలె సుధీర్ రెడ్డి పాల్గొని అనంతరం సంక్షేమ పథకాల బోర్డును ఎమ్మెల్యే డాక్టర్ మూలె సుధీర్ రెడ్డి ఆవిష్కరణ అనంతరం పార్టీ జెండా ఎగురవేశారు. అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ మూలె సుధీర్ రెడ్డి మాట్లాడుతూ సంక్షేమ పాలనతో పేద, మధ్య తరగతి కుటుంబాలకు మన జగనన్న ప్రతి కుటుంబానికి అండగా నిలుస్తున్నారన్నారు. గ్రామ సచివాలయము పరిధిలో నాలుగున్నరేళ్లలో డీబీటీ, నాన్ డీబీటీ క్రింద దాదాపు రూ.35.35కోట్లను పేదలకు అందించామన్నారు. ప్రతి ఒక్కరూ ఈ సంక్షేమంసాగాలని. రాష్ట్రానికి మళ్లీ జగనే కావాలని ఆకాంక్షిస్తున్నారని వెల్లడించారు. గతంలో అవ్వా తాతలకు పింఛన్ రావాలంటే జన్మ భూమి కమిటీలకు డబ్బులు ఇస్తే కానీ పింఛన్ పెట్టే పరిస్థితి లేదని తెలిపారు, అలాగే ఇబీసీ నేస్తం కింద అర్హులైన ప్రతి ఒక్క మహిళలకు నేరుగా వారి అకౌంట్లో డబ్బులు వేయడం జరిగిందని తెలిపారు. గతంలో చంద్రబాబు నాయుడు డ్వాక్రా మహిళలను మోసం చేశాడని తెలిపారు. జగనన్న ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత విడతల వారీగా మాఫీ చేయడం జరిగిందని తెలిపారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ సావిత్రమ్మ, మార్కెట్ యార్డ్ చైర్మన్ రమణారెడ్డి, సుబ్బరాయుడు, సింగిల్ విండో ప్రెసిడెంట్ గురెడ్డి, వైఎస్సార్సీపీ నాయకులు వినయ్, దొడియం విష్ణు, వైఎస్సార్సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి దేవిరెడ్డి మహేశ్వరెడ్డి,జడ్పీటీసీ మహాలక్ష్మి,సర్పంచ్ సోను బాయ్, రాఘవ రెడ్డి, గురు వేణు, శేఖర్, వైఎస్సార్సీపీ నాయకులు కార్యకర్తలు వైఎస్సార్సీపీ అభిమానులు పాల్గొన్నారు. ఆంధ్రప్రదేశ్ కి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమాన్ని ఎమ్మెల్యే డాక్టర్ మూలె సుధీర్ రెడ్డి పాల్గొని అనంతరం సంక్షేమ పథకాల బోర్డును ఎమ్మెల్యే డాక్టర్ మూలె సుధీర్ రెడ్డి ఆవిష్కరణ అనంతరం పార్టీ జెండా ఎగురవేశారు. అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ మూలె సుధీర్ రెడ్డి గారు మాట్లాడుతూ సంక్షేమ పాలనతో పేద, మధ్య తరగతి కుటుంబాలకు మన జగనన్న ప్రతి కుటుంబానికి అండగా నిలుస్తున్నారన్నారు. గ్రామ సచివాలయము పరిధిలో నాలుగు న్నరేళ్లలో డీబీటీ, నాన్డీబీటీ క్రింద దాదాపు రూ.35.35కోట్లను పేదలకు అందించామన్నారు. ప్రతి ఒక్కరూ ఈ సంక్షేమం సాగాలని.. రాష్ట్రానికి మళ్లీ జగనే కావాలని




ఆకాంక్షిస్తున్నారని వెల్లడించారు. గతంలో అవ్వా తాతలకు పింఛన్ రావాలంటే జన్మ భూమి కమిటీలకు డబ్బులు ఇస్తే కానీ పింఛన్ పెట్టే పరిస్థితి లేదని తెలిపారు, అలాగే ఇబీసీ నేస్తం కింద అర్హులైన ప్రతి ఒక్క మహిళలకు నేరుగా వారి అకౌంట్లో డబ్బులు వేయడం జరిగిందని తెలిపారు. గతంలో చంద్రబాబు నాయుడు గారు డ్వాక్రా మహిళలను మోసం చేశాడని తెలిపారు. అనంతరం ఇంటింటికీ తిరిగి ప్రభుత్వం చేసిన మంచిని ప్రతి ఒక్క కార్యకర్తలు మరియు గృహ సారదులు వివరించాలని తెలిపారు” వై ఏపీ నీడ్స్ జగన్” బుక్ లెట్ లను పంపిణీ చేశారు. మునుపెన్నడు లేనివిధంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సచివాలయాల వ్యవస్థ తీసుకొచ్చి ప్రజల ఇంటి ముంగిటికే సంక్షేమ పథకాలు నేరుగా అందిస్తున్న ఏకైక ముఖ్యమంత్రిగా మన్ననలను పొందారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సావిత్రమ్మ, మార్కెట్ యార్డ్ చైర్మన్ రమణారెడ్డి, సుబ్బరాయుడు, సింగిల్ విండో ప్రెసిడెంట్ గురెడ్డి, వైఎస్సార్సీపీ నాయకులు వినయ్, దొడియం విష్ణు, వైఎస్సార్సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి దేవిరెడ్డి మహేశ్వరెడ్డి,జడ్పీటీసీ మహాలక్ష్మి,సర్పంచ్ సోను బాయ్, రాఘవ రెడ్డి, గురు వేణు, శేఖర్, వైఎస్సార్సీపీ నాయకులు కార్యకర్తలు వైఎస్సార్సీపీ అభిమానులు పాల్గొన్నారు.



# రాష్ట్ర ప్రజల సంక్షేమం,శ్రేయస్సుకై పరితపిస్తున్న సీఎం జగన్



– ఎమ్మెల్యే నవాజ్ బాషా వెల్లడి

**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రజల సంక్షేమం, శ్రేయస్సుకై పరితపిస్తున్న ఏకైక నాయకుడు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని మదనపల్లి ఎమ్మెల్యే నవాజ్ బాషా పేర్కొన్నారు. గురువారం పట్టణంలోని 23వ వార్డులో ఆంధ్రప్రదేశ్ కు జగనే ఎందుకు కావాలి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిం చారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మదనపల్లె ఎమ్మెల్యే నవాజ్ బాషా హాజరయ్యారు.ముందుగా పట్టణంలోని మల్లికార్జున థియేటర్‌వీధి నందు ఏర్పాటు చేసిన సమా వేశంలో ఎమ్మెల్యే నవాజ్ బాషా సంక్షేమ పథకాల అమలు తీరుపై స్థానిక ప్రజలకు వివరిం చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి కుల, మత, రాజకీయాలకు అతీతంగా సంక్షేమ పథకా లు అందజేస్తున్నామన్నారు. ముఖ్యంగా మహిళా సాధికారత కోసం ప్రత్యేక పథకాలను అమలు చేస్తున్నా మన్నారు.అనంతరం సచివాల యాల ఇంచార్జ్ అనంత మునిశేఖర్ మాట్లాడుతూ అటు రాష్ట్రాన్ని, పేదప్రజల అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని రాష్ట్రాన్ని ముందుకు నడిపిస్తున్న జగన్మోహన్ రెడ్డిని మరొకసారి ముఖ్యమంత్రిని చేసుకుందామని ప్రజలకు పిలుపునిచ్చారు. అదేవిధంగా మదనపల్లి పట్టణాన్ని ఎమ్మెల్యే నవాజ్ బాషాఅన్నివిధాల అభివృద్ధి చేస్తున్నారన్నారు. ముఖ్య ంగా వార్డులలో మౌలిక సదుపాయాలు కల్పనకు కోట్లాది రూపాయలు నిధులు మంజూరు చేశారని కొనియాడారు. అనంతరం బెంగళూరు రోడ్డులోని బెసెంట్ సర్కిల్ నందు వైయస్సార్ పార్టీ జెండాను ఎగురవేసి, స్థానిక వార్డు సచివాలయం నందు సంక్షేమ పథకాలబోర్డునుఆవిష్కరిం చారు.ఈ కార్యక్రమం లోసచివాలయాల కన్వీనర్ మునిశేఖర్, కో– ఆప్షన్ సభ్యు రాలుబుసిరెడ్డి శారదా రెడ్డి,స్థానిక వైసీపీనాయకులు రెడ్డప్ప యాదవ్,శంకర్ యాదవ్, సచివాలయ సిబ్బంది వాలంటీర్లు పాల్గొన్నారు.

# మూడో రోజుకు చేరిన అంగన్వాడీల సమ్మె :చిత్తశుద్ధితో సమస్యలు పరిష్కరించాలి



**కమలాపురం మేజర్‌న్యూస్ :** మాతా శిశు మరణాలు తగ్గించడానికి నవజాత శిశువులకు పౌష్టికాహారం అందిస్తూ గ్రామీణ ప్రాంతాల్లో ప్రభుత్వానికి ప్రజలు వారిదిగా నిలిచిన అంగన్వాడీల సమస్యల పరిష్కారం చేయాలని రాష్ట్రవ్యాప్తంగా గత మూడు రోజులుగా సమ్మెలో పాల్గొంటూ ఉంటే రాష్ట్ర ప్రభుత్వం బెదిరింపులకు పాల్పడడం సరైనది కాదని ఏఐటియుసి నాయకులు చంద్రశేఖర్ సిఐటియునాయకులుశ్రీనివాసులు రెడ్డిలు ప్రభుత్వాన్నిహెచ్చరించారు.రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న సమ్మెలో భాగంగా కమలాపురం ప్రాజెక్టు పరిధిలోని ఐసిడిఎస్ కార్యాలయం వద్ద గురువారం మూడో రోజు సమ్మెను ఏఐటియుసి సిఐటియు ఆధ్వర్యంలో కొనసాగించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో కార్మిక సమస్యలు పరిష్కరించ వలసింది పోయి అధికారం దాహంతో కార్మికు లను బెదిరించడానికి ప్రయత్నం చేస్తున్నారని నోటికి వచ్చినట్లు మాట్లాడడం సరైనది కాదని వారు అన్నారు కార్మిక వర్గం న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం విన్నవిస్తున్న నేపథ్యంలో శాసనసభ సభ్యుల స్థాయిలో అంగన్వాడీ వర్కర్లను దుర్భాషలాడడం సరైనది కాదని నోరు అదుపులో పెట్టుకోవాలన్నారు కార్మిక వర్గం శాంతియుతంగా చేస్తున్న సమ్మెలో అధికారులు అత్యుత్సాహాన్ని ప్రదర్శించిఅధికారదుర్వినియోగానికి పాల్పడుతు న్నారని సెంటర్ల వద్ద కార్మికులు బీగాలు తీయలేక పోతే పగలగొడతామని సెంటర్ల పైన దాడులకు దిగుతూఉన్నటువంటివారి పైన కోర్టుకు వెళతామని వారు హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ నాయకులు రాణి జ్యోతి సులోచన వసంత శివకుమారి రమీజా లక్ష్మీదేవి భారతి పాల్గొన్నారు



# అత్యవసర సేవలు అందించేందుకే....

అంగన్వాడి కేంద్రాలు స్వాధీనం – ఎంపీడీవో వెంకటరెడ్డి

**రాజుపాళెంమేజర్ న్యూస్ :** జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం మండలంలోని అంగన్వాడి కేంద్రాలనుగురువారం స్వాధీనం చేసుకున్నట్లు ఎంపీడీవోవెంకటరెడ్డితెలిపారు .ఈ కేంద్రాలనునిర్వహిస్తున్నకార్యకర్తలుఆయాలు సమ్మెలో ఉన్నందువల్ల బాలింతలు గర్భవతు లకు అత్యవసరసేవలుఅందించేందుకు ఈ చర్యలు చేపట్టామన్నారు.అంగన్వాడికేంద్రాలను యధావిధిగాతెరిచివాటినిర్వహణబాధ్యత లను గ్రామసచివాలయంసిబ్బందికి అప్పజెప్పమన్నారు

# భారత విద్యార్థి ఫెడరేషన్ జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

**పొద్దుటూరు ప్రతినిధి మేజర్ న్యూస్:** 19వ తేదీ తేదీలలో జరగనున్న భారత విద్యార్థి ఫెడరేషన్ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని స్థానిక పట్టణ కార్యదర్శి సురేష్ విద్యార్థులకు పిలుపునిచ్చారు. గురువారం శారద జూనియర్ కాలేజ్‌లో మహాసభ పోస్టర్లను వారు విడుదలచేశారు.కార్యక్రమంలో ఎస్.ఎఫ్.ఐనాయకులువిజయ్ భాస్కర్, గుర్రప్ప సుబ్బయ్యలు, తదితరులు పాల్గొన్నారు.



# పాదయాత్రలో చెప్పిన మాటలు మరిచిపోయిన వైకాపా ప్రభుత్వం

రాష్ట్ర ముఖ్యమంత్రి బీసీ,ఎస్సీ,మహిళా,ద్రోహి – కడప పార్లమెంట్ తెలుగు యువత ప్రధాన కార్యదర్శి ఆక్కుల గారి విజయ్ కుమార్ రెడ్డి



**పులివెందుల అర్బన్ మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి బీసీ,ఎస్సీ,మహిళా,నిరుద్యోగ, సిపిఎస్ ద్రోహి అని, అంతేకాకుండా పాదయాత్రలో చెప్పిన మాటలు మరిచిపోయిన వైకాపా ప్రభుత్వం అని కడప పార్లమెంట్ తెలుగు యువత ప్రధాన కార్యదర్శి ఆక్కుల గారి విజయ్ కుమార్ రెడ్డి, గవేంద్ర నాథ్ రెడ్డి, జగన్మోహన్ రెడ్డి లు అన్నారు. గురువారం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో వారు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అధికారం తన సొంత ఆస్తులను కాపాడటం కోసం అధికారం చేపట్టాలని ఒక బూటకపు పాదయాత్ర చేపట్టి ఆ పాదయాత్రలో నిరుద్యోగ యువతకు రెండు లక్షల 30 వేల ఉద్యోగాలు ఉన్నాయని వాటిని నిరుద్యోగ యువతకు ఇప్పిస్తామని చెప్పి నాలుగున్నర సంవత్సరంలో పదివేల ఉద్యోగాలు మాత్రమేనిరుద్యోగయువతకు ఇచ్చినారన్నారు. వైకాపా నాయ కులు ప్రభుత్వం ఏర్పాటు అయిన ఆరు నెలలకేఆరులక్షల ఉద్యోగాలు ఇచ్చామనిచెప్పుకోవడంసిగ్గుచేటు అన్నారు. ప్రజలుఅన్నీ గమనిస్తున్నారని ముఖ్యంగా నిరుద్యోగ యువత ఎన్నో కష్టాలు పడుతున్నారని, వచ్చే ఎన్నికలలో వైకాపా పార్టీకి తగిన బుద్ధి చెప్తారని వారుఅన్నారు.ముఖ్యమంత్రి పాదయాత్రలో చెప్పిన మాటలు మరిచిపోయి తన ఆస్తులను కాపాడుకునేందుకు కేంద్రం వద్ద తొత్తుగా పనిచేస్తున్నారన్నారు. వైకాపా ప్రభుత్వం ఆడుదాం ఆంధ్ర అని కార్యక్రమాన్ని పెట్టి నిరుద్యోగ యువకుల జీవితాలతో ఆటలాడుతు న్నారన్నారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి పతనం పులివెందుల నియోజకవర్గం నుంచే మొదలైందని వారన్నారు. రాబోయే 2024 ఎన్నికలలోపులివెందులఓటర్లు తగిన బుద్ధి చెబుతారనివారుజోస్యంచెప్పారు. పులివెందుల నియోజకవర్గంలో 2024 ఎలక్షన్లో మా రెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి భారీ మెజార్టీతో గెలుపొందుతార న్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే వైయస్ జగన్మోహన్ రెడ్డి సంపాదించిన అక్రమ ఆస్తులను బయటపెట్టి జైలుకు పంపడం ఖాయమన్నారు.ఈ కార్యక్ర మంలో నాగేశ్వర్ రెడ్డి, మనోజ్ రెడ్డి, రఘు, తెలుగుదేశం కార్యకర్తలు పాల్గొన్నారు.

# దివ్యాంగులకు టీవీ వితరణ



**లక్కిరెడ్డిపల్లి మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన లక్కిరెడ్డిపల్లి లోని భవిత కార్యాలయంలో చదువుతున్న దివ్యాంగులకు ఉపాధ్యాయులు మూడే సూర్యుడు నాయక్, బుక్కే కృష్ణవేణి దంపతులు గురువారం దివ్యాంగు లకు 10000 రూపాయలు విలువచేసే టీవీని వితరణ చేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ దివ్యాంగులు కు చేయూతనివ్వడం వారి తోడ్పాటుకు దోహదపడడం ఎంతో గొప్ప విషయం అన్నారు. ప్రభుత్వము కదలలేని దివ్యాంగులకు 3000 రూపా యలు ఇంటి వద్దకు ఇవ్వడం అలాగే పాఠశాలకు వచ్చే విద్యార్థులకు ఆటో చార్జీలు ఇవ్వడం దీంతో విద్యార్థులు వీటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని వారిని మంచి విద్యాబుద్ధులు నేర్పించాలన్నారు. అలాగే ఈ దాతలు దివ్యాంగుల సంతోషం కోసం వారు ఈ లోకంలో కనిపించిన దృశ్యాలు చూడాలని వారు ఆనందం కోసం టీవీ వితరణగా ఇవ్వడం గొప్ప విశేషం అన్నారు. జడ్పీహెచ్‌హైస్కూల్‌ప్రధాన ఉపాధ్యాయుడు వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు రెడ్డన్న, సుజాత సుబ్బలక్ష్మమ్మ ఐ ఈ డి ఉపాధ్యాయులు రామ్మోహన్ మనోహర్ ఉపాధ్యాయులు జయంతి వరలక్ష్మి మహాలక్ష్మి నారాయణ నాయక్ జయంతి ఉమాబాయి ఓబయ్య తదితరులు పాల్గొన్నారు

# ఖాళీగా ఉన్న వాలంటీర్ల పోస్టులకు ఇంటర్వ్యూలు



**కలసపాడు మేజర్ న్యూస్:** మన రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి గ్రామీణ ప్రాంతాలలోని ప్రజలకు పటిష్టమైన సేవలు నిర్వహించేందుకు ప్రభుత్వం వాలంటీర్ల వ్యవస్థను ఏర్పాటు చేసిందని ఎంపీడీవో మహబూబ్ బీ తెలిపారు. ముఖ్యమంత్రి గ్రామీణ ప్రజలఅభివృద్ధి పట్ల ఎంతో ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన వాలంటీర్లు తమ విధులను సక్రమంగా నిర్వహించి ప్రజలకు మేలు జరిగే విధంగా పనిచేయాలని తెలిపారు. గురువారం కలస పాడు మండల పరిషత్ కార్యాలయం నందు పంచాయతీల వారీగా ఖాళీగా ఉన్న లింగారెడ్డి పల్లె , మహానంది పల్లె, తంబళ్లపల్లె, చెన్ను పల్లె గ్రామాలలో ఖాళీగాఉన్నవాలంటీర్లకుపోస్టులకుఇంటర్వ్యునిర్వహించారు .గ్రామ అభివృద్ధికి ప్రజలకుసేవచేసేందుకుఎల్లప్పుడూసిద్ధంగా ఉండాలని అందుకు అవసరమైన విది విధానాలను తెలుసుకోవాలని ఎంపీడీవో మహబూబ్ బీ వివరించారు.

# ఎంపి అవినాష్ రెడ్డి చొరవతో బాధిత కుటుంబానికి 5 లక్షల రూపాయల పరిహారం



**పులివెందుల అర్బన్ మేజర్ న్యూస్ :** పులివెందుల మునిసిపాలిటీ పరిధిలో ఇటీవల కురిసిన వర్షాలకు విద్యుత్ స్తంభానికి సప్లై రావడం తో విద్యుత్ షాక్ కి గురి అయ్యి చిరు వ్యాపారి కుటుంబ పెద్ద దిక్కు అయిన పెద్దక్క అనే మహిళ మరణించిన సంగతి విదితమే అయితే బాధిత కుటుంబ సభ్యులు తమను ఆదుకోవాలని ఎంపి అవినాష్ రెడ్డి ని కలవగా వారికి వైఎస్సార్ భీమాద్వారా 5 లక్షలుఎస్పిడిసియల్ అధికారులతో మాట్లాడి ప్రభుత్వం నుంచి మరొక అయిదు లక్షల రూపాయలు ఎక్స్ గ్రేసియా ఇప్పించడం జరిగింది. దానికి సంబంధించిన చెక్ ను మునిసిపల్ ఇంఛార్జి వైఎస్ మనోహర్ రెడ్డి చేతుల మీదుగా బాధిత కుటుంబానికి అందివ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో మునిసిపల్ ఛైర్మెన్ వరప్రసాద్ , రాష్ట్ర సివిల్ సప్లైస్ డైరెక్టర్ హాల్ గంగాధర్ రెడ్డి, జే సిఎస్ ఇంఛార్జి పార్నపల్లి కిషోర్,వైఎస్సార్సీపీ నాయకులు గూడూరు గురు ప్రసాద్,బాబయ్య,కౌన్సిలర్ షాహిద తదితరులు పాల్గొన్నారు

# భగవద్గీత పఠన పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానం



**మైదుకూరు మేజర్‌న్యూస్ :** పూజ్యస్వామిని శివదర్శనానంద సరస్వతీ మాతాజీ చేతుల మీదుగాభగవద్గీతే పఠన పోటీలు – 4 వ అధ్యాయం జ్ఞాన కర్మ సంన్యాసయోగ నందు జరిగినవి.ఇందులో స్కూల్ లెవల్, జోన్ లెవల్, జిల్లా లెవల్‌నందు పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ పఠన పోటీలలో మైదుకూరు,చాపాడుఆర్‌టిపిపిజోన్లకుసంబంధించినవిద్యార్థులు పాల్గొన్నారు. ఇందులో మొత్తం 750 మందివిద్యార్థులు పోటీలో పాల్గొనడం జరిగింది. భగవద్గీత పోటీలోగెలుపొందిన విద్యార్థులకు పూజ్యస్వామిని శివదర్శనానంద సరస్వతీమాతాజీ చేతుల మీదుగా బహుమతుల ప్రధానం మైదుకూరులోని సెయింట్‌ఆల్ఫోన్స్‌లిగోరిస్కూల్‌నందున ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగారవీంద్ర హైస్కూల్– ప్రభాకర్ రెడ్డి, సెయింట్ ఆల్ఫోన్స్ లీగేరి స్కూల్ కరస్పాండెంట్– ఎమ్. ఎమ్. భాషా,శ్రీ శివ చైతన్య హైస్కూల్ కరస్పాండెంట్ ఎ. ఆంజనేయులు సుబ్బారెడ్డి పాల్గొనడం జరిగింది.





పోరుమామిళ్ల మండలం రంగసముద్రం పంచాయతీ కల్వకూరి రమణను వైయస్సార్ స్టూడెంట్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమించిన మన ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదములు తెలియచేస్తున్నాను అని ఎంపిటిసి రమణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి వైయస్సార్ స్టూడెంట్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నన్ను ప్రోత్సహించిన ఎమ్మెల్సీ డిసి గోవింద రెడ్డికి, ఫుడ్ కమిషన్ చైర్మన్ విజయప్రతాప్ రెడ్డికి, విశ్వనాథ్ రెడ్డికి, బద్వేల్ మార్కెట్ యార్డ్ మాజీ వైస్ ప్రెసిడెంట్ రమణారెడ్డికి , లెక్కల రాజశేఖర్ రెడ్డి కి ప్రత్యేకంగా ధన్యవాదములు తెలిచేస్తూ, నాకు ఇచ్చిన ఈ బాధ్యతను బాధ్యతాయుతంగా నిర్వహిస్థానని కల్వకూరి రమణ తెలిపారు.

# ఆప్కాస్ గ్రీవెన్స్ నిర్వహించిన స్టేట్ బోర్డ్ డైరెక్టర్ డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి

**పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ :** విజయనగరంలో జడ్పీ ఆఫీస్ నందు ఆప్కాస్ స్టేట్‌బోర్డుగ్రీవెన్స్ మీటింగ్ డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి, భాస్కర్ రెడ్డిలు ఘనంగా నిర్వహించారు. .ఈ కార్యక్రమంలో డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి మాట్లాడుతూ 2019లో సీఎం ఇచ్చిన హామీలు ప్రకారం 2020లో సమస్తను ఏర్పాటు చేసి నిరుద్యోగులకు వెన్నుదున్నుగా నిలిచారు. ఉద్యోగస్తులు ఈసీఐ హెల్త్ కార్డులను సద్వినియోగం చేసుకోమని కోరారు అంతేకాకుండా ఎవరైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకొని రావాలని వాటి పరిష్కారం దిశగా సీఎం తెలియజేస్తామన్నార .ఈ కార్యక్రమంలో డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తిని మున్సిపల్‌కమిషనర్‌ఘనంగా శాలువాతో సన్మానం చేశారుఈ కార్యక్రమంలో మున్సిపల్‌కౌన్సిలర్‌రాజేష్,ఆనంద్ ,ఆప్కాస్ ఏజీఎం నాగప్రసాద్ పాల్గొన్నారు




# ముఖ్యమంత్రి ఇలాకాలో అంగన్వాడీల ధర్నా

– మేనిఫెస్టోలో అంగన్వాడీలకు చెప్పిన ఏ ఒక్కటి నెరవేర్చలేదు
– టిడిపి ప్రభుత్వము అధికారంలోకి వస్తానే అంగన్వాడి సమస్యలు లేకుండా చేస్తాం
– అంగన్వాడీలకు మద్దతు పలికిన పులివెందుల టిడిపి ఇన్చార్జి బీటెక్ రవి



అంగన్వాడీలకు మద్దతు పలికిన టిడిపి నాయకులు

**పులివెందుల మేజర్‌న్యూస్ :** పులివెందుల పట్టణం లోనిఅంగన్వాడిటీచర్లు ఆయాలు ధర్నాను సలీమా, పద్మావతుల ఆధ్వర్యంలో బుధవారం తాసిల్దార్ కార్యాలయం ఆవరణంలో గురువారం నిర్వహిం చారు. ధర్నాకు మద్దతుగా పులివెందుల టిడిపి ఇన్చార్జ్ బీటెక్ రవి, మరియు టిడిపి నాయకులు వారికి మద్దతు పలికి వారితో ధర్నాల కూర్చొని ప్రభుత్వం పై వ్యతిరేక నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైకాపా ప్రభు త్వం అంగన్వాడీల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరి స్తుందని ఎన్నికలకు ముందు చెప్పిన హామీలు ఏవి అమలు చేయడం లేదని అందువలన అంగన్వాడీలు ధర్నాకు దిగినట్లు వారు తెలిపారు. ఏపీ అంగన్వాడీ వర్కర్స్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఈ ధర్నా నిర్వహిస్తున్నట్లువారికిటిడిపి మద్ద తు పలికినట్లు వారు తెలిపారు. అంగ న్వాడీలను ప్రభుత్వం రెగ్యులరైజేషన్ చేయాలని, వేతనాలు పెంచాలని, సక్రమంగా పౌష్టిగా ఆహారాన్ని అందించాలని వారి డిమాండ్ చేశారు. గర్భిణీలకు, బాలింతలకు అమలు చేస్తున్న పిఎస్ యాప్‌ను రద్దు చేయాలనిఅంగ న్వాడీలు డిమాండ్ చేస్తున్నార న్నారు. అంగన్వాడీలకు ఇస్తున్న ఫోన్లు సక్రమంగా పనిచేయలేదని దీనివల్ల ఫేస్ ఐడి సక్రమంగా పనిచేయకపోవడం వల్ల తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారనివెంటనే పేస్ యాప్ ను తీసేయాలని వారి డిమాండ్ చేశారు. అలాగే కూరగాయలు గ్యాస్ పాలు గుడ్లు బియ్యం నూనె తదితర సామాగ్రి సక్రమంగా ఇవ్వడం లేదని వీటికి సంబంధించిన బిల్లులు మంజూరు చేయడం లేదని దీనివల్లకూడాపిల్లలకుసరైన న్యాయం అంగ న్వాడీలు చేయలేకపోతున్నా మన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో అంగ న్వాడీలకు చెప్పిన ఏ ఒక్కటి కూడా నెరవేర్చలేదని దీనివల్ల వారితో పాటు చిన్న పిల్లలు కూడా తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. టిడిపి ప్రభుత్వం ఉన్నప్పుడు పిల్లలకుసకాలంలోఅన్నిసమకూర్చే వారని వేతనాల నుకూడా సకాలంలో అందించే వారిని వారన్నారు. అంగన్వాడీల సమస్యలను వైకాపా ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని లేని పక్షంలో వారికి మద్దతుగాటిడిపిపార్టీలుఅండగాఉంటాయ న్నారు. టిడిపిప్రభుత్వముఅధికారంలోకి వస్తానే అంగన్వాడి సమస్యలులేకుండాచూడడమే లక్ష్యంగా పని చేస్తా మన్నారు. వెంటనే ప్రభుత్వం దిగివచ్చి అంగన్వాడి సమస్యలు పరిష్కరించాలని వారి డిమాండ్ చేశారు

# అంగన్వాడి కేంద్రాల మౌలిక సదుపాయాల కల్పనే ప్రభుత్వ లక్ష్యం

ఎంపీపీ చీర్ల సురేష్ యాదవ్

**చెన్నూరు మేజర్‌న్యూస్:** అంగన్‌వాడీ కేంద్రాల్లోని చిన్నారులకు మౌలిక సదుపాయాల కల్పనే జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఎంపీపీ చీర్ల సురేష్ యాదవ్ అన్నారు. గురువారం ఎంపీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన నాడు నేడు ద్వారా ప్రభుత్వ పాఠశాలలను ఏ రాష్ట్రంలో లేని విధంగాకార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా అభివృద్ధి చేశారన్నారు. ప్రస్తుతం అంగన్వాడీ కేంద్రాలలో సౌకర్యాలను మెరుగుపరిచేం దుకు నాడు నేడు ద్వారా మండలంలో 55 అంగన్వాడీ కేంద్రాలు ఉండగావాటిలో34అంగన్వాడీ కేంద్రాలకు రెండవ విడత నాడు నేడు ద్వారా మరమ్మత్తులకు చేసేం దుకు గాను 23,31,000 రూపాయల నిధులు ప్రభుత్వం చేసిందన్నారు.ఈ నిధులతో ఆయా అంగన్వాడి కేంద్రాలలో సౌకర్యాలు మెరుగుపర చడంతో పాటు మరమ్మత్తులు చేయడం జరుగుతు ంద న్నారు. మహిళలు ,శిశువుల సంరక్షణ కోసం జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. వెంటనే బ్యాంకు ఖాతాలు ప్రారంభించి పనులు ప్రారంభించాలనిఐసిడిఎస్‌అధికారులకు సూచిం చారు.ప్రతిగ్రామంలోచిన్నారుల తల్లులతో కమి టీలు ఏర్పాటు చేయాలని ఆ కమిటీకి అంగన్వాడీ



వర్కర్‌చైర్మన్‌గా ఉంటారని కమిటీఆధ్వర్యంలో పనులు జరుగుతాయని తెలి పారు.ఎక్కడా అవినీతికి తావు లేకుండా అంగ న్వాడీ కేంద్రాల మరమ్మత్తులు జరగాలనిఎంపీపీ సూచించారు.ఈ సమావేశంలోఎంపిటీసీరఘు రామిరెడ్డి, ఐసిడిఎస్ సూపర్వైజర్ నాగరత్నమ్మ, గుర్రమ్మ పాల్గొన్నారు.

# అన్ని వర్గాల ప్రజలకు మేలు చేసేలా జగన్ పరిపాలన

గడపగడప మన ప్రభుత్వం కార్యక్రమంలో వైఎస్ మనోహర్ రెడ్డి



**పులివెందుల మేజర్‌న్యూస్ :** ముఖ్యమంత్రి జగ న్మోహన్ రెడ్డి అన్ని వర్గాల ప్రజలకు మేలు చేసేలా పరిపాలన కొనసాగిస్తున్నారని గడప గడపకి మన ప్రభుత్వం కార్యక్రమంలో పులివెం దుల మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల్లో భాగంగాగురు వారం పులివెందుల మునిసిపాలిటీ పరిధిలోని స్థానిక చెన్నారెడ్డి కాలనీ లోని మదీనా మసీద్ నుంచి నుంచి ప్రారంభమై సచివాలయ పరిధిలోని చెన్నా రెడ్డి కాలనీ, ముద్ద నూరు రోడ్ తదితర ప్రాం తాల్లో గడప గడప కు మన ప్రభు త్వం కార్యక్రమం మునిసిపల్ ఇంఛార్జి వైఎస్ మనో హర్ రెడ్డి ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్మన్ వరప్ర సాద్ ఏపీ సివిల్ సప్లయర్స్ డైరెక్టర్ గంగాధర్ రెడ్డి కౌన్సిలర్ షాహిదా జేసిఎస్ కన్వీనర్ పార్లపల్లి కిషోర్ ల ఆధ్వర్యంలోగడప గడప కు మన ప్రభుత్వంకార్యక్ర మం కార్యక్రమాలు కొనసాగాయి. ఈ కార్యక్ర మాల్లో ముందుగా వార్డు ప్రజలతో ముఖాముఖిగా మాట్లాడుతూ సమస్యలు తెలుసు కుంటూ కొన్నింటి సమస్యలను సత్వరమే పరిష్క రించే విధంగా అధికారులతో మాట్లాడి చర్యలు చేపట్టడం జరిగింది.మరికొన్నింటినిసంబంధిత అధికారులకు సిఫారసు చేస్తూ, రాబోవు రోజులలో జరగబోయే ఎన్నికలలో జగన్మోహన్ రెడ్డికి ,అవినాష్ రెడ్డికి మద్దతుగా నిలవాలని ప్రజలకు తెలియ చేశారు, ఈ కార్యక్రమంలోమున్సిపల్ కమిషనర్ నర సింహారెడ్డి రెండవ వైస్ చైర్మన్ హాఫీజ్, కౌన్సిలర్ కోడిరమణ , కౌన్సిలర్ దే ని, పురుషోత్తం డేనియల్ కోఆప్షన్ చంద్రమౌళి, బలిజ సంఘం అధ్యక్షుడు గూడూరు ప్రసాద్, వైసిపి నాయకులు బాబయ్యఓ తురు రసూల్, శ్రీరాములు, వీరారెడ్డి, సచివాలయ కన్వీనర్‌లు, జేసీఏ ఇంచార్జ్ చంద్రమౌళి, కొండలరావు, సిద్దయ్య ,సచివాలయ సిబ్బంది మెప్మా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలి

– టిడిపి రాజంపేట పార్లమెంట్ అధికార ప్రతినిధి ఆర్.జె.వెంకటేష్



**మదనపల్లె,మేజర్ న్యూస్ :** మదనపల్లె ఐసిడియస్ కార్యాలయ ప్రాంగణంలో జరుగుతున్న అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ నిరసన దీక్షకు రాజంపేట పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి ఆర్.జె.వెంకటేష్,తెలుగు రైతు రాష్ట్ర కార్యనిర్వా హక కార్యదర్శి రాటకొండ మధుబాబులు గురు వారం మద్దతు తెలిపారు.ఈ సందర్భంగా ఆర్.జె. వెంకటేష్ మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి అంగ న్వాడీలకు అనేక తప్పుడు వాగ్దానాలు ఇచ్చి అధికా రంలోకి రాగానే వాటిని అమలు పరచ కుండా మోసం చేశారని ఆరోపించారు. అంగన్వాడీలు గ్రామీణ ప్రాంతంలో వ్యవసాయ కూలీల కన్నా తక్కువ వేతనాలకు పనిచేస్తున్నారని, అంగన్వాడీ టీచర్లకు రూ.11 వేలు,ఆయాలకు రూ.7 వేలు, వేతనంగా ఇస్తున్నారన్నారు.ఇది శ్రమ దోపిడీ అని ఆరోపిం చారు.అంగన్వాడీ ఉద్యోగులు తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం చేస్తున్న నిరవదిక సమ్మెకు తెలుగు దేశం పార్టీ సంపూర్ణ మద్దతు తెలుపు తోందని స్పష్టం చేశారు. తెలంగాణతో సమానంగా ఇక్కడ కూడా వేతనాలు ఇస్తామని,మిగిలిన ఉద్యోగస్తుల మాదిరిగా బెనిఫిట్స్ ఇవ్వడం జరుగుతుందని, సామాజిక పథకాలు వారి కుటుం బాలకు అంద జేయడం జరుగుతుందని ఒకటో తారీఖునే జీతాలు ఇవ్వడం జరుగుతుందని,మూడు నెలలు ఆగితే టిడిపి అధికారంలోకి వస్తుందని, చంద్రబాబు నాయుడును మరోసారి ముఖ్యమంత్రి చేసి అంగ న్వాడీల సమ స్యలు పరిష్కరిం చు కోవడానికి కలసి రావాలని కోరారు. అనంతరం రాటకొండ మధుబాబు మాట్లా డుతూ అంగ న్వాడీలకు ఎటువంటి సమస్య వచ్చినా మేము మీ వెన్నంటే నడిచి సమస్యలకు పరిష్కారం కోసం పోరాడు తామన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షుడు మేసా రామకృష్ణ,మాజీ సర్పంచ్ భాస్కర్, రావుల మహేష్ రెడ్డి,గండికోట గణేష్, విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీల సమస్యలు ప్రభుత్వానికి పట్టవా..?

– హామీలను నేరవేర్చడంలో వైకాపా ప్రభుత్వం విఫలం – కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం బాధ్యులు ఎస్.రెడ్డి సాహెబ్



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** అంగన్వాడీల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని కాంగ్రెస్ పార్టీ మదనపల్లె ఇంఛార్జ్ ఎస్.రెడ్డి సాహెబ్ ఆరోపించారు.న్యాయమైన డిమాండ్ల సాధనలో భాగంగా అంగన్వాడీలు సీఐటీయూ ఆధ్వర్యంలో నిరవధిక సమ్మెలో పాల్గొన్న విషయం తెలిసిందే.స్థానిక ఐసీడీఎస్ కార్యాలయ ఆవరణలో సమ్మె నిర్వహిస్తున్న అంగనవాడీ సిబ్బందికి గురువారం కాంగ్రెస్ పార్టీ మదనపల్లె ఇన్‌ఛార్జ్ ఎస్.రెడ్డి సాహెబ్ ఆద్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సమ్మెలో పాల్గొని సంఘీభావం ప్రకటించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మదనపల్లె ఇన్‌ఛార్జ్ ఎస్.రెడ్డి సాహెబ్ మాట్లాడుతూ సీఎం జగన్ ఎన్నికల సమయంలో తప్పుడు హామీలు, అమలు కాని వాగ్దానాలతో గద్దెనెక్కి అన్ని శాఖల ఉద్యోగులను, కార్మికులను మోసం చేశారని ఆరోపించారు. న్యాయమైన డిమాండ్ల సాధన కోసం అంగన్వాడీలు విధులు బహిష్కరించి సమ్మెలో పాల్గొన్నారన్నారు.కానీ ప్రజా ప్రతినిధులు, అధికారులు స్పందించకపోవడం దారుణ మన్నారు.కాంగ్రెస్ పార్టీ పాలనలోనే ఉద్యోగులకు అన్ని విధాలా మేలు జరిగింద న్నారు.2024 ఎన్నికల్లో కేంద్రంలో అధికారంలోకి వస్తుందని,ఆ తరువాత ఉద్యోగులకు మేలు చేస్తామంటూ ఆయన వెల్లడించారు.కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందని ఆయన భరోసానిచ్చారు.ఈ కార్యక్రమంలో నాయకులు సురేంద్ర రెడ్డి,సీఐటీయూ నాయకులు,అంగన్వాడీ వర్కర్స్,హెల్పర్స్ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన

బిజెపి మైదుకూరు నియోజకవర్గం కన్వీనర్

మాచనూరు సుబ్బరాయుడు



**మైదుకూరు మేజర్ న్యూస్ :** భారతీయ జనతా పార్టీ మైదుకూరు 14 వ తేదీ సాయంత్రం వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్య క్రమం కడప జిల్లా మైదుకూరు మండలము విశ్వ నాధ పురం గ్రామంలో జరిగినది. మైదుకూరు భారతీయ పార్టీ జనతా పార్టీ బిజెపి నాయకుడు మైదుకూరు నియోజకవర్గం కన్వీనర్‌మాచనూరు సుబ్బరాయుడు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పథకాలు గురించి అందరికీ చెప్పడం,, నానో ఎరువులు పురుగు మందుల డ్రోన్ ద్వారాపిచికారిచేయు విధానంగురించిచెప్పడముజరిగినది. ఈ కార్యక్రమంలో మైదుకూరు రూరల్ మండలం అధ్యక్షులు ఆ రమణయ్య మైదుకూరు అర్బన్ మండలఅధ్యక్షులురామకృష్ణ కాజీపేట మండల అధ్యక్షులు అజయ్ భారతీయ జనతా పార్టీ బిజెపి అభిమానులు రైతులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

సొసైటీ ప్రెసిడెంట్ కల్లూరు రామ్మోహన్ రెడ్డి



**వీరబల్లి మేజర్ న్యూస్ :** సహకార సొసైటీ పరిధిలో ప్రభుత్వం అందజేసే సబ్సిడీ పథకాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని వీరబల్లి సొసైటీ ప్రెసిడెంట్ కల్లూరు రామ్మోహన్‌రెడ్డిఅన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు సొసైటీ పరిధిలో తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించినట్లయితే ప్రభుత్వం నుండి వచ్చే ప్రతి పథకాలకు రైతులు అర్హులవుతారనిఆయన అన్నారు. అదే విధంగా ప్రభుత్వం రైతులు పట్టణాలకు వెళ్లకుండా వారి గ్రామపంచాయతీ పరిధిలోని రైతు భరోసా కేంద్రాలలో ఎరువులు కూడా కోదారులకే విక్రయించడం జరుగుతుందని అన్నారు. ఈ అవకాశం కూడా రైతులు తమ గ్రామం నుంచి ఎరువులను తీసుకెళ్లొచ్చునని దూర ప్రాంతాలకు పోవాల్సిన అవసరం లేదని ఆధార్ కార్డు సహాయంతో ఎరువులను పొందవచ్చును న్నారు.ఆయనతో పాటు సొసైటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## పెండింగ్‌లో ఉన్న వేతనాలు వెంటనే ఇవ్వాలి



**ప్రొద్దుటూరు ప్రతినిధి మేజర్ న్యూస్ :** స్థానిక మున్సిపాలిటీలో 37 మంది క్యాబ్ డ్రైవర్లు పని చేస్తున్నారు వారికి వేతనాలు 6.ఆరు నెలల నుంచి.. ఏడు నెలల వరకు పెండింగ్లో ఉన్నాయి వారికి పెండింగ్ వేతనాలు ఇవ్వాలని వారి ఆటోలను నిలిపివేసి సమ్మెబాట చేపట్టారు. గురువారంఉదయం సిఐటియు.. ఆధ్వర్యంలో విధులు బహిష్కరించి, మున్సిపల్ కార్యాలయం ఎదుట నిరసన తెలియజేశారు. కమిషనర్ ను కలిసి వినతి పత్రం అందజేశారు. సిఐటియు జిల్లా కార్యదర్శి సత్యనారాయణ పట్టణ సిఐటియు కార్యదర్శి విజయ్ కుమార్ మాట్లాడుతూక్యాబ్ డ్రైవర్లకు, పెండింగ్లోఉన్నవేతనాలు చెల్లించా లన.,,అలాగే జీవో నెంబర్ 7 ప్రకారం డ్రైవర్లకు 18,500. ఈ జిఓ క్యాబ్ డ్రైవర్ ల కూడా వర్తింప జేయాలని. క్యాబ్ డ్రైవర్లకు పీఎఫ్ ఈఎస్ఐ సక్రమంగాకట్టాలని..,డ్రైవర్లకు సెలవులు మంజూరు చేయాలని, వాహనాలను బలవత్తులను చేయించా లని కోరారు, రెడ్డి ఏజెన్సీని రద్దు చేయాలన పై అధికారులను కోరారు. ఈనెల క్రిస్మస్ పండగ జనవరి ఫస్ట్. సంక్రాంతి పండగ ఈ మూడు పెద్ద పండుగలు వస్తున్నాయి జీతాలు లేకపోతేమాభార్యపిల్లలను పస్తులు ఉండా ల్నారెంటు కట్టుకో లేక కరెంట్ బిల్లు కట్టుకోలేక కరెంటు కట్ చేసి పోతున్నారు ఇప్పటికైనాక్యాబ్‌డ్రైవర్ల సమస్యలు పరిష్కరించకపోతేఇంకా పెద్ద ఎత్తున ఆందోళన చేసేదానికి వెనకాడబొమ్మని హెచ్చరి స్తున్నాం. క్యాబ్ డ్రైవర్లకు మద్దతుగా. మున్సిపల్ యూనియన్ లీడర్లు పట్టణ అధ్యక్షులుచంటి పట్టణ ప్రధాన కార్యదర్శి సాల్మోను ఉపాధ్యక్షులు రమాదేవి గుర్రమ్మ ప్రమీలమ్మ జాకోబు క్యాబ్ డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

## హిందూ ముస్లిం భాయ్ భాయ్



**పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ :** బద్వేలు పట్టణం లోని ఆంధ్ర ప్రదేశ్ బి.సి చైతన్య సమితి కార్యాలయంలో ప్రజాసంఘాల ఆధ్వర్యాన డిశంబర్ 19 వ తేదీన జరుగనున్న ముస్లిం సమైక్యతా దినోత్సవ కార్యక్రమ వాల్పోస్టర్లను ఆవిష్కరించడమైనది. ఈ కార్యక్రమంలో యోగివేమన విశ్వవిద్యాలయ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యులు కొండపల్లి చిన్న సుబ్బారావు మాట్లాడుతూ మొదట మనమందరం మనుషులం తర్వాత భారతీయులం కులాలకూ మతాలకూ అతీతంగా మనిషిని మనిషి ప్రేమించాలి గౌరవించాలి అప్పుడే అభివృద్ధి సాధ్యమన్నారు. జాతీయ బి.సి సంక్షేమ సంఘ రాష్ట్ర ప్రచార కార్యదర్శి బద్వేలు గురుమూర్తి మాట్లాడుతూ మానవ ధర్మాలను పాటిస్తూ ప్రేమ భక్తికలిగిమానవులందరూ జీవించాలని అన్ని మత గ్రంథాలు చెబుతున్నాయి.హిందూ ముస్లిములుఇతరమతాలవారుసోదరభావంతో జీవించినపుడే మానవులంతా ప్రశాంత జీవనం గడగడమని అన్నారు.బి.సి చైతన్య సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులుబి.సిరమణమాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కొరకు పోరాటం చేసిన అష్ఫుడల్లా ఖాన్, బిస్మిల్‌రాంప్రసాద్‌అను హిందూ ముస్లింస్నేహితులనుబ్రిటీషుప్రభుత్వం ఉరితీశారు. వారు అమరుదలైన రోజు డిశంబర్ 19 వ తేదీ జైభారత్ ఆధ్వర్యాన నెల్లూరు పట్టణం లో మరియు బద్వేలు జరుగు పట్టణం లో జరుగు జయహొ భారత్, హిందూ ముస్లింల సమైక్యతా దినోత్సవ కార్యక్రమ సభలనుజయప్రదంచేయవలసినదిగా కోరినారు. ఈకార్యక్రమంలోబద్దెకలాపీఠంఅధ్యక్షులు సాంబ శివారెడ్డి,ముస్లిం మైనారిటీ నాయకులు మహబూబ్ భాష(బిగ్ బాస్),పట్టణ అభివృద్ద కమిటి కన్వీనర్ నానబాలవెంకటేశ్వర్లు,ఆవాజ్‌కమిటిఅధ్యక్ష కార్యదర్శులు యస.ఎ సత్తార్,అన్వర్ భాష, సభ్యులు రసూల్,ఖాజాగౌస్,సంధానిభాష, రిటైర్డ్ తహశిల్దారురఘురామయ్య,జాతీయబి.సి సంక్షేమ సంఘజిల్లావర్కింగ్‌అధ్యక్షులుయు. రమ ణయాదవ్, యస.యన్‌సుబ్బరాయుడు,రంగ రాజు, డి.బి.యఫ్ రాష్ట్రకార్యవర్గ సభ్యుల చిన్నయ్య, రవి పాల్గొన్నారు.

## ఎస్సై హైమావతి పై దాడి చేసినవారిని శిక్షించాలి

**ప్రొద్దుటూరు ప్రతినిధి మేజర్‌న్యూస్ :** స్థానిక పట్టణం లోని ఎస్సైహైమ వతిపై దాడి చేసినవారిని శిక్షించాలని జనసేన పార్టీ నాయకుడు మాదాసు మురళీ డిమాండ్ చేశారు.స్థానిక కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో మాట్లాడుతూ పోలీస్ ఉన్నతాధికారి పైన దాడులు చేస్తే ఇంతవరుకు పట్టుకొక పోవడం దారుణమన్నారు. ఆ అధికారి బి.సి అయి నందుకే నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు అని బి.సి వర్గ కులస్థులలో అను మానం వ్యక్తం చేస్తూరన్నారు. ఒక బి.సి ఉన్నత మహిళాఅధికారిపై దాడులుచేస్తేస్పందించలెని యంత్రఉగం సామాన్యుల కు ఏమాత్రం ఈ ప్రభుత్వం బద్రత్తకల్పిస్తున్నారో అర్థం అవుతుందన్నారు. నిజాయితీగా పని చేసే అధికారులు తమ మాట వినకపోతే అధికారి పార్టీ నాయకులు తన అనునూయలతో దాడులు చేయడం, లేక లుప్ లైన్ లోకి పంపడం జరుగుతుందన్నారు. దాడి చేసిన వారిని అరెస్ట్ చేయని పక్షంలో ఈ ప్రభుత్వం బి.సి ల అగ్రహానికి గురికాక తప్పదని ప్రభుత్వని హెచ్చరించారు. ఈ సమావేశం లో జనసేనికులు బాలకృష్ణ రెడ్డి, వాసుదేవ్, రాఘువ , చందాబాషా తదితరులు పాల్గొన్నారు.




## బాబు షూర్యుటీ భవిష్యత్తుకు గ్యారెంటీ బీటెక్ రవితో అడుగేద్దాం కార్యక్రమం





**తొండూరు మేజర్ న్యూస్ :** బాబు షూర్యుటీ భవిష్యత్తుకు గ్యారెంటీ బీటెక్ రవి తో అడుగేద్దాం కార్యక్రమం టిడిపి ఇన్–చార్జ్ శ్రీ బీటెక్ రవి సోదరుడు మారెడ్డి జయభరత్ రెడ్డి మరియు టీడీపీ నాయకుల తో కలసి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగ గురువారంపులివెందుల నియోజకవర్గం తొండూరు మండలం తుమ్మలపల్లె, తెలురు,గ్రామలలో టీడీపీ జనసేన ఉమ్మడి మ్యానిఫెస్టో ప్రజలకు వివరిస్తూ ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ ఇంటింటికి తిరుగుతూ తెలుగుదేశం–జనసేన ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మహాశక్తి పథకం ద్వారా మహిళలకు ప్రజలకు అందించే పథకాల గురించి కరపత్రాలను పంచి వివరించారు. రాబోయే ఎన్నికలలో సైకిల్ గుర్తుకు ఓటు వేసి తెలుగుదేశం పార్టీని గెలిపించాలని జయభరత్ రెడ్డి కోరారు.కార్యక్రమంలో తొండూరు మండల ఇంచార్జ్ శివ మోహన్ రెడ్డి , తుమ్మలపల్లె, తెలురు టీడీపీ నాయకులు నాగేశ్వర రెడ్డి, లక్ష్మీనారాయణ రెడ్డి, రామచంద్ర రెడ్డి,కృష్ణా రెడ్డి, మారుతీ రెడ్డి, మోహన్ రెడ్డి,తదితర టీడీపి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఆడుదాం ఆంధ్ర పోటీలను విజయవంతం చేయాలి



మాట్లాడుతున్న ప్రత్యేక అధికారి ఓబులేసు నందన్

**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మంగా చేపట్టనున్న ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం విజయవంతం చేయాలని మండల ప్రత్యేక అధికారి ఓబులేష్ నందన్‌పేర్కొన్నారు. గురువారంస్థానిక ఎంపీడీవో సభా భవనంలో మండలంలోని పిఈటి ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల ప్రత్యేక అధికారి ఓబులేష్ నందన్ మాట్లాడుతూ ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో ఆటలు పోటీలు కబాడీ, బ్యాడ్మింటన్, కోకో, క్రికెట్, వాలీబాల్ వంటి పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే ప్రతి సచివాలయం నుంచి పేర్లు నమోదు చేసుకున్నారని, పోటీలునిర్వహించేందుకు గ్రౌండ్‌ఏర్పాట్లవిషయమై పిఈ టి ఉపాధ్యాయులకు తో సమీక్ష సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో మండల విస్తరణ అధికారి జి శివప్రసాద్,పిఈటి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# వచ్చి వెళ్ళిపోయారు... కరువు పరిస్థితులు తూతూ మంత్రంగా




**లక్కిరెడ్డిపల్లి మేజర్‌న్యూస్ :** కరువు ప్రాంతాల పరిశీలనకు వచ్చిన కేంద్ర బృందం వచ్చారు తూతూ మంత్రంగా పరిశీలించి వెళ్లారునీ రాష్ట్ర రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వంగమల్ల రంగారెడ్డి పేర్కొన్నారు. గురువారం ఆయన లక్కిరెడ్డిపల్లి లో విలేకరులతో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఏపీలో కరువు పర్యటన పరిశీలనకై వచ్చారు గాని ఎక్కడ గాని నష్టపోయిన రైతులతో మాట్లాడకుండా కారులో వచ్చి అధికారులు చెప్పేటివి విని వెళ్లిపోయారని వారన్నారు. అలాగే లిస్టులో ఉన్న మండలాలను రద్దు చేసుకుంటూ కొన్ని మండలాలకు తూతు మంత్రంగా పంటలు పరిశీలించారని ఆయన అన్నారు.జిల్లాలో కరువు తీవ్రంగా ఉంటే ఏ నియోజక వర్గాలలో ఏ పంట దెబ్బతిన్నది ఏ మండలంలో ఏ రైతు నష్టపోయి నాడు అని పరిశీలన చేయకుండా చేతులు దులుపుకొని వెళ్లిపోయారని వారన్నారు. అన్ని మండలాలలో రైతులందరూ 8 గంటల ఎదురుచూస్తూ నిరాశకు లోనయ్యారు ఆయన అన్నారు .జిల్లాలో ఆరు నియోజక వర్గాలకు కాను 30 మండలాలలో నష్టపోయిన రైతులను గుర్తించి వినతి పత్రం సమర్పిస్తామనుకుంటే లక్కిరెడ్డిపల్లి గాలివీడు మండలాలకు రాకుండా చిన్నమండెం రామాపురం మండలాలలో తూత మంత్రంగా పరిశీలించి వెళ్లారనివారన్నారు.పంట నష్టమే రైతులకు పెట్టు బడి సహాయం కింద ఎకరాకు 10,000 ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమానికి జిల్లా అధ్యక్షులు శ్రీకృష్ణదేవరాయ పాల్గొన్నారు


# విలేఖరులు కావలెను

17 సంవత్సరాలుగా వెలువడుతున్న ప్రముఖ తెలుగు దినపత్రికలో పనిచేయడానికి మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయిలో విలేఖరి, ఆర్.సి. ఇన్‌చార్జి, స్టాఫ్ రిపోర్టర్‌గా పని చేయడానికి వెంటనే దరఖాస్తు చేసుకోండి.

**కడప జిల్లా**
కడప నియోజకవర్గంలో
కడప సిటీ, క్రైం
టౌన్, అర్బన్
జమ్మలమడుగు నియోజకవర్గంలో
జమ్మలమడుగు అర్బన్,
మైలవరం,
పెద్దముడియం

ప్రొద్దుటూరు నియోజకవర్గంలో
ప్రొద్దుటూరు రూరల్, అర్బన్
మైదుకూరు నియోజకవర్గంలో
చాపాడు, ఖాజీపేట,
బీ మఠం
బద్వేలు నియోజకవర్గంలో
బద్వేలు ఆర్సీ ఇన్‌చార్జ్
బద్వేలు టౌన్,అర్బన్

**అన్నమయ్య జిల్లా**
రాయచోటిలో
రాయచోటి క్రైం, సంబేపల్లి
పీలేరు నియోజకవర్గంలో
గుర్రంకొండ
రాజంపేట నియోజకవర్గంలో
ఒంటిమిట్ట, వీరబల్లి
ఓబులవారిపల్లి, పెనగలూరు

మదనపల్లి నియోజకవర్గంలో
మదనపల్లి రూరల్, అర్బన్
తంబళ్లపల్లె నియోజకవర్గంలో
పిటియం,
కడప వైఎస్సార్, అన్నమయ్య జిల్లాలలో అన్ని కేంద్రాల్లో పని చేయడానికి ఆసక్తి కలిగిన అనుభవజ్ఞులైన వారు సంప్రదించ వచ్చును.

సూర్య

యన్.ఆరీఫ్ అలి రీజినల్ మేనేజర్
ఇర్షాద్ బేగ్ బ్రాంచ్ మేనేజర్

సెల్ :
80740 10854
98854 04140
76720 42522


## విద్యుత్‌ను పొదుపుగా వాడి...వృధాను అరికట్టాలి : జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు



**కడప బ్యూరో మేజర్‌న్యూస్:** విద్యుత్ చాలా విలువైనదని, దానిని పొదుపుగా వినియోగించి.. వృధాను అరికట్టాలని జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు పిలుపునిచ్చారు. గురువారం జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో రాష్ట్ర ప్రభుత్వ ఇంధన శాఖ ఆధ్వర్యంలో చేపడుతున్న జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాలకు సంబంధించిన పోస్టర్ ను జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు కడప నగర మేయర్ తో కలిసి విడుదల చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... ఇంధన శాఖ ఆధ్వర్యంలో చేపడుతున్న జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాల కార్యక్రమం.. భవిష్యత్తు తరాలకు వనరులను పరిరక్షించడంలో కీలక పాత్ర పోషిస్తుందన్నారు. ప్రజలకు ఇంధన పొదుపుపై అవగాహన కల్పించేందుకు జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాలను 14 డిసెంబర్ నుంచి 20 డిసెంబర్ వరకు జరుపుతున్నట్లుగా తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజలందరూ ఇంధనాన్ని పొదుపు చేయాలని, విద్యుత్ శాఖ వారు తెలుపుతున్న చిట్కాలు పాటించి విద్యుత్ ఆదా చేయాలని పిలుపునిచ్చారు. ఎస్పీడీసీఎల్ ఎస్ రమణ మాట్లాడుతూ జిల్లా ప్రజలలో విద్యుత్ ఆదా యొక్క అవసరాన్ని, వనరుల పరిరక్షణ గురించి అవగాహన పెంపొందిం చేందుకు విద్యుత్ పరిరక్షణ వారోత్సవాలను చేపడుతున్నట్లుగా తెలిపారు. ప్రతి ఇంటిలో లైట్లు, ఫ్యాన్లు, ఎలక్ట్రిక్ కుక్కర్, ఏసీ, ఫ్రిడ్జ్, గీజర్, వంటి విద్యుత్ ఉపకరణాలను ఉపయోగించేటప్పుడు విద్యుత్ శాఖ వారు ఇచ్చిన చిట్కాలను పాటించి విద్యుత్తును ఆదా చేయడంతో పాటు విద్యుత్ బిల్లులను తగ్గించుకోవచ్చని తెలిపారు. విద్యుత్ ఆదా చేయడం వలన ఇంధన డిమాండ్ తగ్గి తద్వారా బొగ్గు,చమురు,గ్యాస్‌వాడకము తగ్గి వాతావరణంలోకర్బనరసాయనకాలుష్యాలను తగ్గించవచ్చన్నారు.భవిష్యత్‌లో భావి తరాల వారికి వెలుగులు అందిచడం కొరకు ప్రతి ఒక్కరు బాధ్యతతో విద్యుత్ పొదుపు చేయాలనీ విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమము లో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (టెక్నికల్) హరి సేవ్య నాయక్, విజిలెన్స్ ఇన్స్పెక్టర్ భాస్కర రెడ్డి విద్యుత్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## అంగన్వాడీల సమ్మెకు బీజేపీ నాయకుల సంఘీభావం...

**బి.కొత్తకోట, మేజర్‌న్యూస్:** బి. కొత్తకోట నగరం పంచాయతీలో అంగన్వాడీల డిమాండ్లపై అంగన్వాడి కార్యకర్తలు చేపట్టిన నిరవధిక సమ్మె కు బీజేపీ నాయకులు సంఘీభావం తెలిపారు. గురువారం బీజేపీ మండల కన్వీనర్ దేరంగుల రామదాసు అంగన్వాడి వర్కర్స్ యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మీ సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి మీ సమస్యలను పరిష్కా రానికి మా వంతు కృషి చేస్తామని తెలిపారు. అంగన్వాడీ వర్కర్స్ యొక్క సమస్యలని పరిష్కరించి వారిని సమ్మె నుంచి విరమించేలా చర్యలు చేపట్టాలని ఈ సందర్భంగా అధికారులను ఆయన కోరారు. బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు గోరంట్ల రమేష్, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ రంగా రెడ్డి, మండల బీజేపీ నాయకులు ముకుంద, మురళి, అంగన్వాడీ కార్యకర్తలు, పాల్గొన్నారు.




సూర్య
పాఠకులకు విజ్ఞప్తి

సూర్య పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. నేటి దినపత్రిక సూర్యలో ప్రచురితమయ్యే కథనాలు, వార్తలు మీకు నచ్చిన, నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తీసుకువస్తే మేము వార్తలను మరింత ఆసక్తికరంగా తీర్చిదిద్దడానికి వీలవుతుంది.

9885404140 ఫోన్ నెంబర్‌కు ప్రతి రోజూ ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల మధ్య మీ అభిప్రాయాలు తెలియజేయవచ్చు. మీరు చెప్పేది క్లుప్తంగా సూటిగా పద్ధతిగా వుండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగప డుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.

అభిప్రాయాలు పంపదలిస్తే...
ప్రజా స్పందన, నేటి దినపత్రిక సూర్య
వైఎస్ఆర్ కడప, అన్నమయ్య జిల్లాలు
8074010854,9885404140
ఈ నెంబర్లకు సంప్రదించండి


## మోకాళ్ళపై కూర్చొని అంగన్వాడీల వినూత్న నిరసన

**లక్కిరెడ్డిపల్లి మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన లక్కిరెడ్డిపల్లిలో అంగన్‌వాడీ కార్యకర్తల సమ్మె మూడవ రోజూ కొనసాగింది. తమపై ప్రభుత్వం బెదిరింపులు ఆపాలని వారు డిమాండ్ చేస్తున్నారు. సమస్యలు పరిష్కరించే వరకు సమ్మె కొనసాగించాలని అంగన్‌వాడీ సంఘాలు నిర్ణయించాయి. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ నేపథ్యంలో అంగన్‌వాడీ కేంద్రా లు మూతపడ్డాయి. అంగ న్వాడీలతో వెట్టిచాకిరీ చేయిస్తున్న జగన్ ప్రభుత్వం డిమాండ్లు పరిష్కరించమంటే కక్షగట్టి వేధిస్తోందని, రైల్వే కోడూరు, బొబ్బిలి ఎమ్మెల్యేలు శ్రీనివాసులు, చిన్న అప్పలనాయుడు అంగన్వాడీల గురించి అసభ్యకరంగా మాట్లాడడం ఎంతవరకు సమంజసమని లక్కిరెడ్డిపల్లి ప్రాజెక్టు అధ్యక్షురాలు సుకుమారి ధ్వజమెత్తారు.వీరిద్దరి ఎమ్మెల్యేల నియోజకవర్గాలలో ప్రజలే కాక అంగన్వాడీలు వారి కుటుంబ సభ్యులు కూడా ఓట్లు వేసి గెలిపిస్తేనే వీరు ఎమ్మెల్యేలుగా గెలిచారు అనే విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. విరివూరు ఎమ్మెల్యేలు అంగనవాడిలకు తక్షణం క్షమాపణ చెప్పకుంటే రాజకీయ భవిష్యత్తు లేకుండా చేస్తామని హెచ్చరించారు.తెలంగాణ కంటే జీతాలు ఎక్కువ ఇస్తామని ప్రగల్భాలు పలికిన సీఎం ఇప్పుడెందుకు నోరెత్తడం లేదని ప్రశ్నించారు.ఈ కార్యక్రమంలో ప్రభావతమ్మ, ఓబులమ్మ ,రుక్మిణి, లక్ష్మీదేవి, నాగవేణి, తదితరులు పాల్గొన్నారు



## వివాహ వేడుకలలో పాల్గొన్న వైఎస్సార్సీపీ నాయకులు

**పులివెందుల మేజర్ న్యూస్ :** పులివెందుల మునిసిపాలిటీ మాజీ కౌన్సిలర్ రమణ కుమార్తె ,వైఎస్సార్సీపీ యూత్ మహి చెల్లెలు వివాహం పులివెందుల లోని విజయ్ గార్డెన్స్ లో వైభవంగా నిర్వహించారు. ఈ వివాహ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మునిసిపల్ ఇంఛార్జి వైఎస్ మనోహర్ రెడ్డి , సింహాద్రిపురం మండల వైకాపా ఇన్చార్జ్ వైయస్ అభిషేక్ రెడ్డి, ఛైర్మెన్ వరప్రసాద్ ,మార్కెట్ యార్డ్ ఛైర్మెన్ చిన్నప్ప ,రాష్ట్ర సివిల్ సప్లైస్ డైరెక్టర్ హోల్ గంగాధర్ రెడ్డి ,కౌన్సిలర్ విజయ్ నాయుడు , ఇతర వైఎస్సార్సీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొని నూతన వధూ వరులను ఆశీర్వదించారు.



# ఎపి క్రిస్టియన్ మైనారిటీ కార్పొరేషన్ ఎండిని కలిసిన కలిసిన బోనాసి జాన్ బాబు



**మదనపల్లె,మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ క్రిస్టియన్ మైనారిటీ కార్పొరేషన్ ఎండి డాక్టర్ అమర్లపూడి శేఖర్ ని విజయవాడలో గురువారం క్రిస్టియన్ మైనార్టీ కార్పొరేషన్ కార్యాలయం నందు అన్నమయ్య జిల్లా వైయస్సార్సీపి క్రిస్టియన్ అనుబంధ విభాగ చైర్మన్ బోనాసి జాన్ బాబు గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు.అయన మాట్లాడుతూ డిసెంబర్ నెల 25వ తేదీన జరిగే క్రిస్మస్ పండుగ సందర్భంగా జిల్లాలో ఉన్న పాస్టర్లకు గౌరవ వేతనం కోసం ఈ వారంలో ప్రభుత్వం నిధులు విడుదల చేయాలని కోరడం జరిగిందని పేర్కొన్నారు. అలాగే ప్రభుత్వం తరపున నిర్వహిస్తున్న సెమీ క్రిస్మస్ ప్రోగ్రాంను అన్నమయ్య జిల్లాలో జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో నిర్వ హించాలని తేదీని ఖరారు చేయాలని ఆయన కోరారు. అన్నమయ్య జిల్లాలో ఉన్న క్రైస్తవ పాస్టర్లకు,సంఘాలకు వైయస్సార్సీపి నాయకులకు ఆంధ్రప్రదేశ్ క్రిస్టియన్ మైనారిటీ కార్పొరేషన్ ఆధ్వర్యంలోజరగబోతున్నఐటిక్రిస్మస్ప్రోగ్రాంకుముఖ్యఅతిథులుగారాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్‌రెడ్డినిఆహ్వానిస్తున్నట్లుఆయనతెలిపారు.రాష్ట్రంలోజరగబోవు క్రిస్మస్ జిల్లాలో ప్రభుత్వం నిర్వహిస్తున్న క్రిస్మస్ వేడుకలకు క్రైస్తవులు హాజరై జయప్రదం చేయాలని ఆయన కోరారు.

# ప్రకృతి వ్యవసాయంలో తక్కువ పెట్టుబడితో కషాయాలు తయారీ



**పులివెందుల మేజర్‌న్యూస్:** పులివెందుల మండలంలోని చంద్రగిరి యూనిట్ ఈ. కొత్తపల్లి గ్రామంలో సీ. రవీంద్ర రెడ్డి అనే రైతు 365 రోజులు ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో ప్రధాన పంటలోఅంతర పంటలు అవలంబిస్తున్నారు.ఈ రైతు అరటి లో అంతర పంటలు, ఎటిఎం మోడల్ అలా మోడల్స్ విధానాలు పాటిస్తూ దాని కోసం దశపర్ని కషాయం తయారు చేయడం జరిగింది. ఇందులో 2కేజీల పొగాకు,2కేజీల వెల్లుల్లి, 2కేజీల పచ్చిమిర్చి, 20 లీ ఆవు మూత్రం 13 రకాలు ఆకులు వేపాకు 5కేజీలు మిగతా ఆకులు 2కేజీల చొప్పున వేసి తయారీ చెయ్యడం జరిగిందన్నారు. అలాగే ప్రధాన పంట కంటే అంతర పంటలు ద్వారా అధిక ఆదాయాలు మరియు మా ఆరోగ్యలు కపాడుకుంటూ ఖర్చులు తగ్గించుకుంటున్నాను అని ఆ రైతు యొక్క అనుభవాలు తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో యూనిట్ ఇంఛార్జి లు డొక్కా చంద్ర శేఖర్, సీ యామినిలత రైతులు పాల్గొన్నారు.

# 17న జిల్లాస్థాయి క్రాస్ కంట్రీ పోటీలు

**ప్రొద్దుటూరు ప్రతినిధి మేజర్‌న్యూస్ :** బాషా అథ్లెటిక్స్ పౌండేషన్ ఆధ్వర్యంలో డిసెంబర్ నెల 17న ఆదివారం స్థానిక కొర్రపాడు రోడ్డు లోని టి వి ఆర్ హైస్కూల్ నందు జిల్లాస్థాయి క్రాస్ కంట్రీ పోటీలు నిర్వహిస్తున్నామని భాష అథ్లెటిక్స్ ఫౌండేషన్ కార్యదర్శి అహ్మర్ బాషా జిల్లా అథ్లెటిక్స్ సంఘం అధ్యక్షులు బసిరెడ్డి వీర కళ్యాణ్ రెడ్డి ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా పురుషులకు 10 కి.మీ., మహిళలకు 10 కిలో మీటర్లు, 20 సం.లోపు బాలురకు 8 కి.మీ., బాలికలకు 6 కి.మీ., 18 సం.లోపు బాలురకు 6 కి.మీ., బాలికలకు 4 కి.మీ,16 సం.లోపు బాలురకు 2 కి.మీ., బాలికలకు 2 కి.మీ., పోటీలు వుంటాయని వివరించారు. పాల్గొనదలచినవారు వయస్సు ధ్రువీకరణ కొరకై ఆధార్ కార్డు తమ వెంట తెచ్చి నిర్వా హకులకు సమర్పించవలసిన ఉంటుందనివిజేతలకు ప్రశంసా పత్రాలు బహూకరించ బడతాయని పేర్కొన్నారు.ఇందులో ప్రతిభ కనబరిచిన వారిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రస్థాయి క్రాస్ కంట్రీ ( దూరపు పరుగు పందెం పోటీలు) పోటీలు 24.12. 2023న కాకినాడ జిల్లా సామర్లకోటలో జరగనున్నాయని వివరించారు. మరిన్ని వివరాలకై 9949686586, 8019880995 భాష అథ్లెటిక్స్ ఫౌండేషన్ కార్యదర్శి అహ్మర్ బాషాను సంప్రదించాలని సూచించారు.

# మాజీ మంత్రి కొల్లు రవీంద్రను కలిసిన దుర్గాప్రసాద్

**మదనపల్లె,మేజర్ న్యూస్ :** మాజీ మంత్రి తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు, తెలుగుదేశం పార్టీ బీసీ పెడరేషన్ రాష్ట్ర కన్వీనర్ కొల్లు రవీంద్రను అన్నమయ్య జిల్లా బెస్త సాధికార కమిటీ అధ్యక్షులు దుర్గ ప్రసాద్ మర్యాదపూర్వకంగా కలిశారు.ఇందులో భాగంగా గురువారం చిత్తూరు నియోజకవర్గం,కాణిపాక వరసిద్ధి వినాయకుడి ఆలయం వద్ద పూలమాల,శాలువతో ఆయనకు ఘనస్వాగతం పలికారు.అనంతరం చిత్తూరు జిల్లాలో డాక్టర్ సి.ఆర్.రాజన్ పార్టీ కార్యాలయ ప్రారంభోత్సవం లోను చిత్తూరు జిల్లా తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు దొరబాబు,చంద్రగిరి నియోజకవర్గం ఇంచార్జ్ పులివర్తి నాని,కొల్లు రవీంద్ర సోదరుడు కొల్లు సుబ్బు మరియు మాజీ మేయర్,మాజీ జిల్లా పరిషత్ చెర్మన్ కౌన్సిలర్లతో కలసి కొల్లు రవీంద్రకు ఘన స్వాగతం పలికే కార్యక్రమంలో దుర్గాప్రసాద్ (ముంబై దుర్గా) కార్యకర్తలు పాల్గొన్నారు. అలాగే అన్నమయ్య జిల్లా బెస్త సాధికార కమిటీ కార్య క్రమాలను అయన దృష్టికి తీసుకు వెళ్లడం జరిగిందని పేర్కొన్నారు.



# అంగన్వాడీలకు సీఎం ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

– జనసేన పార్టీ రాయలసీమ కో-కన్వీనర్ గంగారపు రాందాస్ చౌదరి



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** ఉల్లిగడ్డకు,ఉర్లగడ్డకు తేడాతెలియని సీఎం జగన్మోహన్ రెడ్డికి అంగన్వాడీల సమస్యలు ఏమి తెలుస్తాయంటూ జనసేన రాయల సీమ కో-కన్వీనర్ గంగారపు రామదాస్ చౌదరి ఎద్దేవా చేశారు.న్యాయమైన డిమాండ్ల సాధన లో భాగంగా ఐసీడీఎస్ కార్యాలయ ఆవరణలో అంగన్వాడీలు నిరవధిక సమ్మెలోకి దిగారు.గురు వారం జనసేన పార్టీ రాయలసీమ కో కన్వీనర్ గంగారపు రామదాస్ చౌదరి ఆద్వర్యంలో జనసేన పార్టీ నాయకులు సమ్మెలో పాల్గొని సంఘీభావం ప్రకటించారు.ఈ సందర్భంగా రామదాస్ చౌదరి మాట్లాడుతూ అంగన్వాడీల న్యాయమైన డిమాండ్లు న్యాయంగానే ఉన్నాయన్నారు.వీటిని పరిష్కరించడంలో సీఎం జగన్ పూర్తిగా విఫలమయ్యారని ఆరోపించారు.జగన్మోహన్ రెడ్డి అన్నివర్గాల వారినీ మోసం చేసి అధికారంలోకి వచ్చాడని దుయ్య బట్టారు.కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, నాణ్యమైన సరుకులు అందివ్వాలని,సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యుటీ అమలు చేయాలని డిమాండ్ చేశారు.వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో జనసేన – టిడిపి సంకీర్ణ ప్రభుత్వాన్ని తీసుకొస్తామని స్పష్టం చేశారు. అనంతరం జనసేన పార్టీ ఉమ్మడి చిత్తూరు జిల్లా ప్రధానకార్యదర్శిజంగాలశివరామ్ రాయల్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా నిరసన వ్యక్తం చేస్తున్న అంగనవాడీ సిబ్బందికి సంపూర్ణ మద్దతు నిస్తున్నామన్నారు.న్యాయమైన డిమాండ్ సాధన కోసం ప్రభుత్వంపై పోరాటానికి దిగిన అంగనవాడీ టీచర్లు, ఆయాలకు అంగనవాడీ కేంద్రాలలో చదివే చిన్నారుల తల్లిదండ్రులు సంపూర్ణ మద్దతు ఇవ్వాలని పిలుపునిచ్చారు.2024లో జనసేన,టీడీపీ ఉమ్మడి ప్రభుత్వం ఏర్పాటుతో అటు ప్రజా,ఇటు ఉద్యోగుల సమస్యలను పరిష్కారమవుతా యన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శిజంగాల శివరాం,టౌన్ ప్రెసిడెంట్ నాయని జగదీష్, రూరల్ అధ్యక్షులు గ్రానైట్ బాబు,రామ సముద్రం మండల ఉపాధ్యక్షులు గడ్డం లక్ష్మిపతి, చంద్రశేఖర, జంగాల గౌతమ్, నవాజ్, పవన్, శంకర,కుమార్,లవన్న,ఐటీవిభాగం లక్ష్మి నారాయణ, జనార్ధన్, నరేష్, ఆదినారాయణ, సీఐటీయూ నాయకుడు ప్రభా కర్ రెడ్డి,అంగన్వాడీ వర్కర్స్, హెల్పర్స్,తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ తపాలా ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి : ఏవి.రమణ రైతు నాయకులు

**మైదుకూరు మేజర్‌న్యూస్ :** గ్రామీణ తపాల ఉద్యోగులు ఎదుర్కొంటున్నసమస్యల పరిష్కారం కోసం గత మూడు రోజులుగా ఉద్యోగులు చేస్తున్న ఉద్యమానికి మద్దతుగా ఈరోజు రైతు సేవా సమితి కడప జిల్లా అధ్యక్షులు ఏవి. రమణ మైదుకూరు పట్టణ శాఖ అధ్యక్షులు కే రామ్మోహన్ ఉద్యమానికి మద్దతు గా పాల్గొని మద్దతు తెలపడం జరిగింది. ఈ సందర్భంగాఉద్యోగులు ఎదుర్కొంటున్న ఈ క్రింది సమస్యలు పరిష్కరించాలని రైతు నాయకులు కోరడం జరిగింది.సమస్యలు,1. ప్రతి జిడిఎస్ కి సివిల్ సర్వెంట్ హోదా కల్పించి, ఎనిమిది గంటల పని భారాన్ని కల్పించాలి.2. సీనియర్ జిడిఎస్ లకు




12,24,36, సర్వీస్ పూర్తయిన వారికి అదనపు ఇంక్రిమెంట్లు మంజూరు చేయాలి. మూడు గ్రూప్ ఇన్సూరెన్స్ మరియు గ్రాండ్యిటిని 5 లక్షలకు పెంచాలి.4. జిడిఎస్ కాంట్రిబ్యూషన్ 10 శాతం డిపార్ట్మెంట్ 10 శాతంగా నిర్ధారించి తాత్కాలిక పెన్షన్ ఇవ్వాలి.5. రెగ్యులర్ జిడిఎస్ లో పెట్టినప్పుడు వర్క్ లోడ్ తో సంబంధం లేకుండా సబ్ ట్యూట్ ని అనుమతించాలి. అన్ని రకాల స్కీములపై ఇన్సిడెంట్ కమిషన్ పద్ధతి రద్దుచేసి, వాటిని పనిభారం లోకి తీసుకోవాలి.7.7వ తేదీన కమిటీ లో అమలు కాని అన్ని అంశాలను వెంటనే అమలు చేయాలి.8. టార్గెట్, మేళాల రూపంలో జిడిఎస్ ఉద్యోగులు ఎదుర్కొంటున్న అన్ని రకాల వేధింపులను ఆపేయాలి.తపాలా ఉద్యోగులు ఎదుర్కొంటున్న పై సమస్యల పరిష్కారం కోసం వారు చేస్తున్న ఉద్యమానికి సంపూర్ణంగా అండదండగా ఉంటామని రైతు సేవా సమితి తెలియజేయడం జరిగింది

# ప్రభుత్వ శాఖలలో వందశాతం లక్ష్యాలను పూర్తి చేయండి

జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్

**అన్నమయ్య బ్యూరో,మేజర్ న్యూస్ :** ప్రభుత్వ శాఖల ద్వారా జిల్లాలో అమలవుతున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలలో వందశాతం లక్ష్యాలను పూర్తి చేయాలని జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం విజయవాడ ఏపీ సచివాలయం నుంచి రెవెన్యూ, రీసర్వే, ఎంపీఎఫ్సి గోడౌన్లకు భూ కేటాయింపు, వ్యవసాయం, పశుసంవర్ధక, డెయిరీ డెవలప్మెంట్, హౌసింగ్, ఇంటి పట్టాలు, ఇళ్ల నిర్మాణం, పీఆర్ %డ% ఆర్డీ ప్రాధాన్యత భవనాలు, ఉపాధి హామీ – వేజ్ జనరేషన్, జల్ జీవన్ మిషన్ తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లతో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.కెఎస్.జవహర్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ఆయా అంశాలలో తీసుకోవాల్సిన చర్యలపై దిశా నిర్దేశం చేశారు. రాయచోటి కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్, డిఆర్ఓ సత్యనారాయణ పాల్గొన్నారువీడియో కాన్ఫరెన్స్ అనంతరం అధికారులతో జేసి మాట్లాడుతూ.... జిల్లాలో రెండో దశలో చేపట్టిన రీ సర్వేను పారదర్శకంగా పూర్తి చేయాలన్నారు. పట్టణ ప్రాంతాల రీ సర్వే కార్యక్రమాలను ముమ్మరం చేయాలన్నారు. జాతీయరహదారుల అంశంలో భాగంగా సేకరించిన భూములకు అవార్డు పాస్ చేసిన వాటిని ఎన్హెచ్ఎఐ అధికారులకు వెంటనే స్వాధీనం చేయాలన్నారు. అలాగే భూమిరాశి పోర్టల్ లో ప్రాజెక్టు వారి ప్రగతి వివరాలు నమోదు చేయాలని సూచించారు. ఎంపీఎఫ్సి గోడౌన్లకు భూ కేటాయింపు అంశాన్ని సమీక్షించి కార్యాచరణను వేగవంతం చేయాల న్నారు. ఇటీవలి మిచౌంగ్ తుఫాను దాటికి జిల్లాలో నష్టపోయిన వ్యవసాయ ఉద్యాన పంటల వివరాల నమోదును త్వరితగతిన పూర్తి చేసి ఆయా గ్రామాలలో సోషల్ ఆడిట్ నిర్వహించాలని వ్యవ సాయ అనుబంధ శాఖల అధికారులకు సూచించారు. తుఫానుతో నష్టపోయి మరలా పంటలు వేసుకునే వారికి అవసరమైన విత్తనాలు సరఫరా చేసేలా ప్రణాళిక రూపొందించుకోవాలనివ్యవసాయశాఖఅధికారులకు సూచించారు. జిల్లాలో గృహ నిర్మాణాలను వేగవంతం చేయాలని కాలనీలో మౌలిక వసతుల కల్పనకు అధిక



ప్రాధాన్యత ఇవ్వాలని లక్ష్యం దిశగా త్వరితగతిన ఇండ్లను పూర్తి చేయించాలన్నారు. పంచాయతీరాజ్ మరియు ఉపాధి హామీ పథకాల అమలను సమీక్షించి తగు సూచనలు జారీ చేశారు. వికసిత్ భారత్ సంకల్పయాత్ర పై విస్తృతంగా అవగాహన కల్పించాలనిపంచాయతీఅధికారులకు సూచించారు. పాడి పరిశ్రమ అభివృద్ధిలో భాగంగా మహిళా పాడి రైతులకు అవసరమైన రుణాలు అందించాలని, జగనన్న పాలవెల్లువ కార్యక్రమాలలో లక్ష్యాలను సాధించాలని, జల్ జీవన్ కార్యక్రమం లక్ష్యాలను పూర్తి చేసేందుకు అధికారులు కృషి చేయాలని జేసి పేర్కొన్నారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



శిధిలావస్థలో టెక్స్టైల్ పార్కు నిరసన తెలియజేస్తున్న దృశ్యం

# టెక్స్ టైల్ పార్కుకు రాజకీయ గ్రహణం వీడాలి

**జమ్మలమడుగు మేజర్‌న్యూస్ :** జమ్మలమడుగు నియోజకవర్గం లోని మైలవరం మండలం లో చేనేతల ఆశాజనకం అయిన కలల స్వప్నం అయిన టెక్స్ టైల్ పార్కు ప్రారంభానికి నోచుకోక శిధిలావస్థలో ఉన్న భావనలు వెక్కిరిస్తున్నాయి అని ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు వీరనాల శివ నారాయణ తెలిపారు. గురువారం నాడు మైలవరం నందు చేనేతలతో కలిసి టెక్స్ టైల్స్ పార్కు ను సందర్శించి అక్కడ నిరసన నిర్వహించారు. ఈ సందర్భంగా శివ నారాయణ మాట్లాడుతూ ప్రభుత్వాలు మారుతున్న,అధికార యంత్రాంగం మారుతున్న మైలవరం లోని చేనేతల కోసం నిర్మించిన టెక్స్ టైల్ పార్కు భవిష్యత్ మాత్రం మారడం లేదుఅన్నారు. పాలకులు,అధికారుల నిర్లక్ష్యంతోనే ఈ దుస్థితి ఏర్పడింది అన్నారు. 2006 లో ప్రారంభమైన టెక్స్ టైల్ పార్కు నాడు రాజశేఖర రెడ్డి ప్రభుత్వం హయాంలో 2009 లో నిర్మాణం పూర్తి అయ్యింది అన్నారు. దీనికోసం నాటి ప్రభుత్వం 62 ఎకరాల భూమి కేటాయించిందని 7 కోట్ల 60 లక్షల రూపాయలు ఖర్చు పార్కు నిర్మాణానికి కేటాయించారు అన్నారు. అన్ని వున్న అల్లుడి నోట్లో శని అన్న సామెతగా అన్ని కుదిరినా ప్రారంభానికి నోచుక్కోనీ పరిస్థితి నెలకొంది అన్నారు. పార్కు వస్తె వేల చేనేతల కుటుంబాలకు జీవనోపాధి,వ్యాపార సంవృద్ధి లభిస్తుంది అన్నారు. ప్రొద్దుటూరు, జమ్మలమడుగు చుట్టూ ప్రక్కల మండలాలు, గ్రామాలు లో చేనేతల ఎక్కువగా మగ్గల పై జీవిస్తున్నారని ఇది వస్తె కుటుంబాలు బాగుపడతాయి అన్నారు. ఎన్నికలలో చేనేతల ఓట్లు కావాలి కానీ వారి పార్కు మాత్రం ఏర్పాటు చేయరు అన్నారు. చేనేతల నేసిన బట్టలు ఉత్పత్తి మార్కెట్ లేక ఇబ్బందులు పడుతున్నారనిదళారీల మీద ఏర్పడు తున్నారు అన్నారు. పార్కు వస్తె ఉత్పత్తి మార్కెట్ సదుపాయం కలుగుతుంది అన్నారు. వివిధ రకాల యూనిట్లలో 118 ప్లాట్లు కేటాయించింది అన్నారు. పార్కులో 20 డయింగ్ 25 హ్యాండ్లూమ్ 20 పవర్లు 50 రెడీమేడ్ గర్భం యూనిట్ ఏర్పాటుకుసిద్ధం చేశారన్నారు. కానీ పార్క్ ప్రారంభం కాకుంటే ఇంకెక్కడ అన్నారు. కోట్ల రూపాయలు ఖర్చు చేసి నిర్మించిన భావనలు పశువుల మేతకు నిలయంగా మారిందని అన్నారు. పార్కు భూమిఅన్యాక్రాంతం అవుతున్నది అన్నారు. ప్రభుత్వాలు ఎన్నికల హామీలలో టెక్స్ టైల్ పార్కు మేమొస్తే ఏర్పాటు చేస్తామని నాటి టీడీపీ,తర్వాత వచ్చిన వైఎస్ఆర్సీపీ రెండు హామీలు ఇచ్చి తర్వాత మరిచాయి అన్నారు. రాజశేఖర్ రెడ్డి ఆశయాలు కొనసాగిస్తాననిచెప్పిఅధికారంలోకి వచ్చిన తనయుడు జగన్మోహన్ రెడ్డి తన తండ్రి వేసినటువంటి పునాది టెక్స్ టైల్ పార్కు ప్రారంభానికి ఎందుకు ప్రయత్నించడం లేదని అన్నారు. రానున్నది ఎన్నికల కాలం అని ఇప్పటికి అయిన రాష్ట్ర ప్రభుత్వం ప్రేమే కలల స్వగ్నమైన టెక్స్టైల్ పార్కు ప్రారంభించి చేనేతల ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని లేకుంటే రాబోవు ఎన్నికల లో తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని తెలిపారు. చేనేత టెక్స్ టైల్స్ పార్కు ఏర్పాటు అయ్యే వరకు పోరాటం సాగిస్తూనే వుంటాం అన్నారు. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పల్లా లక్ష్మీనారాయణ, సహాయ కార్యదర్శి కొండయ్య,శివశంకర్, శేషయ్య, గోపాల్, నరసింహులు, గొరిగే. కృష్ణ, సుబ్బారాయుడు, సంజీవ రాయుడు పాల్గొన్నారు.

# గ్రామీణ తపాల శాఖ ఉద్యోగులు నిరవధిక సమ్మె

## రిజైడ్ డివిజనల్ సెక్రెటరీ వి సీ రాముడు డిమాండ్


తపాలా ఉద్యోగులు నిరవధిక సమ్మె నిర్వహిస్తున్న దృశ్యం

**జమ్మలమడుగు మేజర్ న్యూస్ :** గ్రామీణ తపాలా శాఖ ఉద్యోగులు తమ డిమాండ్ల సాధన కోసం నిరవధిక సమ్మె సమ్మెను ప్రతి ఒక్కరు పాల్గొని జయప్రదం చేయాలని రిటైర్డ్ డివిజనల్ సెక్రెటరీ విసి రాముడు డిమాండ్ చేశారు గురువారం. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు ఎనిమిది ప్రధాన డిమాండ్లను పరిష్కరించాలని కోరారు ప్రతి జిడిఎస్ ఉద్యోగికి " సివిల్ సర్వెంట్ " హెూదా కల్పించి8 గంటల పని భారాన్ని కల్పించాలని కోరారు సీనియర్ జిడిఎస్ లకి సర్వీస్ పూర్తి అయిన వారికి అదనపు ఇంక్రిమెంట్లు కల్పించాలని కోరారు జిడిఎస్ కాంట్రిబ్యూషన్ 10% శాతం డిపార్ట్మెంట్ 10% నిర్ధారించి తాత్కాలిక పెన్షన్ ఇవ్వాలని కోరారు ఈ డిమాండ్లు పరిష్కరించే వరకు దేశవ్యాప్తంగా సమ్మె కొనసాగుతుందని తెలిపారు ఈ సందర్భంగా జమ్మలమడుగు పెద్ద పోస్ట్ ఆఫీస్ ఎదురుగా సమ్మెకు రిటైర్డ్ డివిజనల్ సెక్రటరీ వి సి రాముడు అసిస్టెంట్ సెక్రటరీ శ్రీనివాసులు బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ రామ సుబ్బారెడ్డి గౌస్ బాష మధు శివారెడ్డి నాయక్ సుబ్బు గురు శేఖర్ ప్రతాపరెడ్డి జగదీష్ సాయి దీప్ సావిత్రి సత్యం నాయక్ తదితరులు సమ్మెలో పాల్గొన్నారు

# జాతీయస్థాయి తైక్వాండో క్రీడా పోటీల్లో బంగారు పతకం సాధించిన విద్యార్థి



**పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ :** ఉత్తరాఖండ్ రాష్ట్రంలోని డెహ్రాడూన్ లో జరిగిన జాతీయ స్థాయి తైక్వాండో క్రీడా పోటీల్లో కడప జిల్లా పోరుమామిళ్ళ గ్రామం లోని వారియర్స్ అకాడమీ నుంచి నదిష్ బంగారు పతకం సాధించడం జరిగింది. ఈ నెల 1,2,3 తేదీల్లో డెహ్రాడూన్ లో జరిగిన జాతీయ స్థాయి పోటీల్లో బంగారు పథకం సాధించిన విద్యార్థిని వారియార్స్ అకాడమీ కోచ్ సుభాష్ రఫీ అభినందించారు . అలాగే దీపిక పునీత్ ఈ జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొనడం జరిగింది .వీరందరినీ జిల్లా తైక్వాండో కార్యదర్శి నాయబ్ రసూల్ అభినందించారు.

# దుర్గమ్మ సేవలో కొండూరు అజయ్ రెడ్డి ,పంజం



**రైల్వే కోడూరు మేజర్ న్యూస్:** రాష్ట్ర స్కిల్ డెవలప్మెంట్ చైర్మన్ కొండూరు అజయ్ రెడ్డి, అన్నమయ్య జిల్లా వ్యవసాయ సలహా మండల చైర్మన్ పంజం సుకుమార్ రెడ్డి లు గురువారం విజయవాడలోని కనకదుర్గమ్మ ను సందర్శించి,తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూరాష్ట్రప్రజలు సుభిక్షంగా ఉండాలని, ముఖ్యమంత్రికి దీవెనలు మెండుగా ఉండాలని వారు మొక్కులు చెల్లించుకున్నట్లు వారు తెలిపారు.

# చిన్న, మధ్య తరగతి వ్యాపారులను ఇబ్బంది పెట్టడం సరికాదు : టిడిపి ఇంచార్జ్ ప్రవీణ్ రెడ్డి

**ప్రొద్దుటూరు ప్రతినిధి మేజర్ న్యూస్ :** స్థానిక చిన్న, మధ్య తరగతి వ్యాపారులను ఇబ్బంది పెట్టడం సరికాదు నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్ జి. వి. ప్రవీణ్ కుమార్ రెడ్డి అన్నారు. గురువారం స్థానిక టిబి రోడ్డు లోని ఆయన కార్యాలయంలో విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రొద్దుటూరు వ్యాపార రీత్యా దేశ వ్యాప్తంగా ప్రొద్దుటూరు ను రెండవముంబైగాఖ్యాతిచెందిందని, అలాంటి ప్రొద్దుటూరులోప్రస్తుతంవ్యాపారుల పరిస్థితి దయనీయంగా వుందన్నారు. ప్రొద్దుటూరు లో అధికార పార్టీకి అనుకూలంగా లేని వారిపై ఐటి, జీఎస్టీ అధికారులు



దాడులు చేస్తున్నారని, ఇది వ్యాపారులకు ఇబ్బందికరమైన పరిస్థితి అన్నారు. ఇటీవలపట్టణంలోఒక షాపింగ్ మాల్ ప్రారంభోత్సవ సమయంలో ట్రాఫిక్ స్థంబించేలా పోలీసులే వ్యవహరించారన్నారు. ఇలాంటి మాల్స్ ప్రవేశంతో చిరు వ్యాపారులు ఇబ్బందులకు గురవుతారన్నారు. తనకు రానున్న సార్వత్రిక ఎన్నికలలో ఎమ్మెల్యే గా అవకాశం కల్పిస్తే శాంతియుత ప్రొద్దుటూరు ను ఏర్పాటు చేయడంతో పాటువ్యాపారులుస్వేచ్ఛగావ్యాపారం చేసుకునే అవకాశంకల్పిస్తానని వివరించారు. కార్పోరేట్ సంస్థలను తాను ఏనాడూ ప్రోత్సహించనని స్పష్టం చేశారు.

# ప్రజాసేవకే నా జీవితం అంకితం

## అన్నమయ్య జిల్లా జనసేన నాయకులు జిలకరమురళి రాయల్



**రాజంపేట ప్రతినిధి మేజర్ న్యూస్ :** అన్నమయ్యజిల్లా జనసేన నాయకులు గల్ఫ్ భారతీయుల సేవా సంఘము అధ్యక్షులుజిలకర మురళి రాయల్ ఆయన తన జీవితాన్ని పూర్తిగా ప్రజా జీవితానికి అంకితం చేశారు. నిరాదరణకు గురైన ఆడపడుచులకు ఆత్మబంధువుగా, అర్ధాంతరంగాతనువు చాలించిన వారి మృతదేహాలను స్వదేశంలో వారి బంధువులకు అప్పగించి కన్నీళ్లు తుడిచిన దయాశీలి గావీల్ చైర్ లో నడవలేని వారిని స్వయంగా తానే గల్ఫ్ నుండి స్వదేశానికి చేర్చిన కరుణామూర్తి ఆయనే అన్నమయ్య జిల్లా జనసేన నాయకులు గల్ఫ్ భారతీయుల సేవా సంఘము అధ్యక్షులు జిలకర రాయల్ ఆయన గురించి తెలుసుకొని ప్రజలకు తెలియ జేయాలని గురువారం విలేకరుల బృందం ఆయనను పలకరించింది .ఆయన మాటల్లోనే తాను తాను 2013 నుండి గల్ఫ్‌లో తన తన గ్రామానికి చెందిన పేద వ్యక్తి ఆత్మహత్య చేసుకోగా అతని మృతదేహాన్ని స్వదేశానికి తరలించడంతో ఈ యొక్క సామాజిక కార్యక్రమాన్ని ప్రారంభించానని అప్పటినుండి ఇప్పటివరక సుమారు 2000 మృతదేహాలను స్వదేశానికి తీసుకువచ్చి వారి బంధువులకు అప్పగించి వారినిఓదార్చానన్నారు అలాగే సుమారు 250 మంది నడవలేని స్థితిలో ఉన్న పేషెంట్లను వీల్ చైర్లపైన స్వదేశానికి స్వయంగా తానే తీసుకువచ్చి వారిని వారి బంధువులు అప్పగించానని ఆయన అన్నారు. ఇటు కాశ్మీర్ నుండి అటు కన్యాకుమారి వరకు కులమత భాషా పరంగా లేక ఆపదలో ఉన్న ప్రతి నిరుపేద భారతీయులందరికి సేవలు చేశానని అన్నారు. ఇందుకు గల్ఫ్ లో కువైట్ అధికార యంత్రాంగం గాని మన భారత రాయబార కార్యాలయము అధికారులు దాతలు అందరూ సహకరించారని అన్నారు. ఈరోజు గల్ఫ్ లో ఏ ఒక్కరికి ఈ చిన్న ఆపదొచ్చిన వెంటనే తనకు తనకు ఫోన్ చేస్తారని వారికి సేవ చేయడంలోనే తనకు ఎంతో ఆనందం ఉందన్నారు అలాగే పెనగలూరు మండలంలో వెలగచర్ల ,సిరివరము, నారాయణ నెల్లూరు, ఓదేటి వారి పల్లె , కంబాలగుంట, కోడి చెన్నయ్య గారి పల్లె హరిజనవాడ అరుంధతివాడ తదితర గ్రామాలలోతదితర గ్రామాలలో అనేకమందికి ఆర్థికంగానూ ఆరోగ్యపరంగానూ సామాజి కపరంగాను అనేక సేవలు అందించాను అని ఆయన తెలిపారు. పెనగలూరు మండల అధ్యక్షుడుగా పనిచేసి పెనగలూరు మండలం ప్రజలకు మరింత సేవలు చేయాలని తనకు ఉందని ఈ అవకాశం ప్రజలు రాజకీయ నాయకులు తనకు కల్పించాలన్నారు. మనదేశంలో ఎవరు సహాయ సహాయ సహకారాలు అందించలేదని రాజకీయంగా అనేకమంది ఇబ్బం దులకు గురిచేసారన్నారు అందుకే ఈరోజు జనసేన పార్టీలో చేరి ప్రజా సేవ చేయడానికి నిర్ణయించుకున్నానని పార్టీ అధిష్టానం తనకు గుర్తింపునిచ్చి తనకు జిల్లా స్థాయిలో కానీ గల్ఫ్ లో కానీ సముచిత స్థానం కల్పించి తన సేవలఉపయోగించుకోవాలని ఆయన తెలిపారు . గల్ఫ్ లోసుమారు లక్ష 75 వేల పైచిలుకు ఓట్లను తాను పార్టీకి తీసుకు రాగలరని ఆయని సందర్భంగా ధీమా వ్యక్తం చేశారు.

# ఏఐటియుసి నూతన మండల అధ్యక్షునిగా పిడుగు వీరయ్య, కార్యదర్శిగా మహమ్మద్ హుస్సేన్ (సఫా) ఏకగ్రీవ ఎన్నిక

**పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ :** మంగళవారం పోరుమామిళ్ల పట్టణంలో మహాసభ నిర్వహించడం జరిగింది . ఈ మహాసభలో అధ్యక్ష కార్యదర్శుల తోపాటు, కోశాధికారిగా మెరుగ రమేశ్ , రేణుకమ్మ, ఉపాధ్యక్షులుగా వెంకటేశ్వర్లు,బాలయ్య,సహాయకార్యదర్శులుగాకోడూరు కేశవ, నరసింహులు, కౌన్సిల్ సభ్యులుగా అబ్దుల్ ఖాదర్, విష్ణు , గురప్ప, రాబియమ్మ, చంద్ర, రవీంద్ర, శీలి చెన్నయ్య, హుస్సేన్ పీరా తో పాటు 17 మంది నూతనమండలకమిటీఏకగ్రీవంగాఎన్నుకోవడంజరిగిం దని ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి పిడుగు మస్తాన్ ప్రకటించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ శక్తి వంచన లేకుండా చేతనైనంత వరకు కార్మికుల కోసం నిరంతరం పనిచేస్తామని, కార్మికులు ఎల్లవేళలా మాకు సహకారం అందించి తోడుగా ఉండాలని వారు కోరారు.





# కడప జిల్లాలో కరువు పై స్పందించకపోతే ఎమ్మెల్యేలు ఎంపీ ఇళ్లను ముట్టడిస్తాం

## - కలెక్టరేట్ ధర్నాలో అఖిలపక్ష రైతు సంఘాలు రాజకీయ పార్టీలు పిలుపు



**కడప సెవెన్ రోడ్స్ మేజర్ న్యూస్ :** కరువు, తుఫాను వలన నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోకపోతే ఆందోళన ఉధృతం చేస్తామని అఖిలపక్ష పార్టీలు, ప్రజాసంఘాలు నాయకులు హెచ్చరించారు.రాష్ట్రవ్యాప్తంగా ఒకవైపు కరువు, మరోవైపు మిచౌంగ్ తుఫాను వల్ల ప్రజలు పెద్ద ఎత్తున నష్టపోయి కష్టాల్లో ఉంటే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు చీమకుట్టినట్లు కూడా లేదని కరువు,తుఫాన్ సహాయక చర్యలు చేపట్టకపోతే ఆందోళన ఉధృతం చేస్తామని, కడప జిల్లాను కరువు జాబితాలో చేర్చకపోతే ప్రజా ప్రతినిధుల ఇండ్లను ముట్టడిస్తామని గురువారం స్థానిక కలెక్టరేట్ వద్ద జరిగిన ఆందోళనలో సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర, జనసేన పార్టీ జిల్లా అధ్యక్షుడు సుంకర శ్రీనివాసులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఎస్ ఏ సత్తార్, సిపిఎం నగర కార్యదర్శి రామ్మోహన్ రెడ్డి, తెలుగు రైతు సంఘం జిల్లా నాయకులు మల్లికార్జున, అవ్వరు మల్లికార్జున, ప్రతాపరెడ్డి, కృష్ణ హెచ్చరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ఈశాన్య, నైరుతి ఋతుపవనాలు దరి చేరక తగినంత వర్షపాతం నమోదు కాలేదు అన్నారు. వర్షాలు వస్తాయన్న నమ్మకంతో రైతులు దుక్కి దున్ని, ఎరువులు, విత్తనాలు విత్తితే మొలకెత్తకుండానే బుగ్గిపాలయ్యాయి అన్నారు. అరాకొరగా వేసిన పంటలు కూడా తెగుళ్ళ, వర్షాభావంతో పూర్తిగా ఎండిపోయాయన్నారు. మరో మారు కడప జిల్లా కరువు వాతన పడ్డప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన 103 కరువు మండలాల జాబితాలో ముఖ్యమంత్రి సొంత జిల్లా కడపలో ఒక్క మండలం కూడా కరువు జాబితాలో చేర్చకపోవడం బాధ్యతారాహిత్యానికి నిదర్శనం అన్నారు. ఎన్నికల ముందు నీటి పారుదల ప్రాజెక్టులకు నిధులు కేటాయించి యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి ప్రతి గ్రామానికి తాగునీరు, ప్రతి ఎకరాకు సాగునీరు అందించి కరువు, వలసలు, ఆత్మహత్యల నుండి శాశ్వతంగా విముక్తి చేస్తానని నమ్మబలికి అధికారంలోకి వచ్చి నాలుగున్నర సంవత్సరాలు దాటిన గాలేరు నగరి, హంద్రీనీవా, తెలుగు గంగా, వెలుగొండ, రాజోలి ప్రాజెక్టులు, పంట కాలువలు పూర్తికి అవసరమైన నిధుల కేటాయింపులో తీవ్రమైన నిర్లక్ష్యం చేయడం వల్ల రాయలసీమ మరో మారు కరువాతన పడ్డది అన్నారు. రాయలసీమ నీటి వెతలు తీరేందుకు జాతీయ హోదా కలిగిన పోలవరం ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టంతో పూర్తి చేయడం ద్వారా నీటి సర్దుబాట్ల ద్వారా రాయలసీమకు నీటినందించే వెసులుబాటును కూడా కేంద్రంలో బిజెపి ప్రభుత్వం పోలవరానికి నిధులు కుంటి సాకులు వెతుకుతోందన్నారు. ప్రాజెక్టు సామర్థ్యాన్ని తగ్గించి బ్యారేజిగా మార్చబోతున్నదన్నారు. కర్ణాటక, తెలంగాణ ఎన్నికల నేపథ్యంలో ఎగువ భద్ర ప్రాజెక్టుకు జాతీయ హోదా, కృష్ణా జలాల పునః పంపిణీ పేరుతో ఉమ్మడి రాష్ట్రంలో ప్రాజెక్టుల వారీగా కేటాయించిన నీటిని పున సమీక్ష చేస్తూ గెజిట్ నోటిఫికేషన్ తీసుకువచ్చి, శ్రీశైలం, నాగార్జునసాగర్ కే ఓ ఆర్ ఎం బి పర్యవేక్షణలోకి నెట్టడం, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం, రాయలసీమ ప్రయోజనాలకు పెనుముప్పు కలిగించడం వంటి చర్యలను జగన్మోహన్ రెడ్డి ప్రశ్నించకపోవడం వ్యక్తిగత ప్రయోజనాల కోసం రాష్ట్ర ప్రజల ప్రయోజనాలను పణంగా పెట్టడమే అన్నారు. ఒకవైపు కరువు వల్ల నష్టపోయిన రైతాంగం ప్రజల వివరాలు సేకరించడం పూర్తికాకుండానే మరోవైపు మిచౌగ్ తుఫాను వల్ల పంటలు పూర్తిగా నేలమట్టమయ్యాయి అన్నారు. వరుస అతివృష్టి అనావృష్టి వల్ల నష్టపోయిన రైతాంగానికి మరో మారు వచ్చిన కరువు తుఫాను వల్ల చేతికొచ్చిన పంటలు చేలోనే తడిసి ముద్దయ్యాయున్నారు. పెట్టుబడి భారం పెరిగిపోయి అధిక వడ్డీలకు అప్పు చేసి వేసిన పంటలు ప్రకృతి వైపరీత్యాల వల్ల నష్టపోయి చేసిన అప్పులు తీరకపోతే అవమానభారాలతో రైతులకు ఆత్మహత్యలు శరణ్యం అవుతున్నాయన్నారు. తక్షణం ప్రభుత్వం స్పందించి కరువు తుఫాను వల్ల నష్టపోయిన రైతాంగం వివరాలు సేకరించి ప్రస్తుత స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం నష్టపరిహారాన్ని, పంటల బీమా పరిహారాన్ని చెల్లించాలన్నారు. ప్రత్యామ్నాయ పంటలకు విత్తనాలు ఎరువులు పురుగు మందులు ఉచితంగా పంపిణీ చేయాలన్నారు. వ్యవసాయ రుణాలు మాఫీ చేసి కొత్తగా రుణాలు మంజూరు చేయాలన్నారు. సూక్ష్మ నీటి సేద్యం పరికరాలపై ఇచ్చే రాయితీని పెంచి ఇవ్వాలన్నారు. దెబ్బతిన్న రోడ్లు కాలువలు కరెంటు రహదారుల పునరుద్ధరణకు నిధులు కేటాయించాలన్నారు. నీటిపారుదల ప్రాజెక్టును పంట కాలువల పూర్తికి అవసరమైన నిధుల కేటాయింపు జరగాలన్నారు. కరువు తుఫాను జాతీయ విపత్తుగా ప్రకటించి కేంద్ర పరిశీలక బృందాలను పంపించి కేంద్ర ప్రభుత్వం సహాయ చర్యలు చేపట్టాలన్నారు. కరువు మాన్యువల్ ను కూడా సమూలంగా మార్చాలన్నారు. జిల్లాలో ఇంతటి విపత్తు సంభవించిన జిల్లాలో ఎంపీ ఎమ్మెల్యేలు స్పందించక పోవడం బాధాకరమన్నారు. ముఖ్యమంత్రి సొంత జిల్లాలో కరువు విలయతాండవం చేస్తున్న కరువు జాబితాలో ఒక్క మండలం చేర్చకపోతే ఒక్క ప్రజాప్రతినిధి కూడా మాట్లాడకపోవడం ప్రజల పట్ల వీరుకున్న చిత్తశుద్ధి బయటపడుతుందన్నారు. జిల్లాపరిషత్ సమావేశంలో ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి కరువు పై ప్రస్తావన చేస్తే అధికార పార్టీ మంత్రి ప్రజాప్రతినిధులు కరువు పై అవహేళన చేయడం వారి అహంకారానికి పరాకాష్ట అన్నారు. కేంద్రంలో, రాష్ట్రంలో రైతాంగ ప్రభు త్వాలు ఆలించడం లేదని రాబందుల ప్రభుత్వాలుగా మారాయని వారు తీవ్రంగా విమర్శించారు. కరువు తుఫాను పై స్పందించకపోతే ఆందోళన ఉధృతం చేస్తామని రానున్న ఎన్నికల్లో తగిన గుణపాఠం చెబుతామనివారుహెచ్చరించారు. ఈ కార్యక్రమంలోసిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బి రామయ్య, ఎల్ నాగ సుబ్బారెడ్డి, యం. వి సుబ్బారెడ్డి, సి బసురునిస, సి సుబ్రహ్మణ్యం, పి చంద్రశేఖర్, ఎన్ వెంకటశివ,వీరశేఖర్,జివేణుగోపాల్, కే.సి.బాదుల్లా, రైతుసంఘాలజిల్లా ప్రధాన కార్యదర్శులు పి భాస్కర్, దస్తగిరి రెడ్డి, మనోహర్ రెడ్డి, యానాదయ్య, మునయ్య, ఓబయ్య, పడిగే వెంకటరమణ, జనసేన నాయకులు పత్తి విశ్వనాథ్, పాల్గొన్నారు.

# విలేకరి రాజు తల్లి మృతి

## పరామర్శించిన టీడీపీ నాయకులు కర్నాటి వెంకట్ రెడ్డి

**కలసపాడు మేజర్ న్యూస్ :** కలసపాడు మండలంలోని చెన్నారెడ్డి పల్లె గ్రామం లో టీవీ5 రిపోర్టర్ రాజు తల్లి గారైన మార్తమ్మ అనారోగ్యం తో మరణించారు.వారిమృతదేహానికినివాళులుఅర్పించి, కుటుంబ సభ్యులను తెలుగుదేశం పార్టీ మండల నాయకుడు కర్నాటి వెంకటరెడ్డి ఆధ్వర్యంలో టీవీ5రిపోర్టర్రాజుకుటుంబాన్నిపరామర్శించిరాజుతల్లి మార్తమ్మ మృతదేహానికినివాళులర్పించారు.పలువురునాయకులుకార్యకర్తలు పాల్గొన్నారు.




# కమర్షియల్ క్లర్క్‌ను ఏర్పాటు చేసే విషయం ఉన్నతాధికారుల దృష్టికి

**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్ :** కమర్షియల్ క్లర్క్‌ను ఏర్పాటుచేసేవిషయంఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి న్నట్లు డివిజన్ రైల్వే మెంబర్ షామీర్ బాష తెలిపారు. గురువారం ఈ విషయమైఅన్‌రిజర్వ్‌డ్ టికెటింగ్ సిస్టమ్ టిక్కెట్‌ల జారీ కోసం ప్రొద్దుటూరు రైల్వే స్టేషన్‌లో స్టేషన్ టిక్కెట్ బుకింగ్ ఏజెంట్ కోరకు డీసిఎం సోమశేఖర నాయుడు, డిఆర్ఎం పరిశీలిస్తున్నారని వివరించారు.





రైల్వే కోడూరు మండలం ఉప్పర పల్లి గ్రామం వద్ద మోటార్ బైక్ పోవుచుండగా,ప్రమాదవశాత్తు చెట్టు కొమ్మ ఢీకొని తీవ్రంగా గాయపడిన గాదిరాజు రమేష్ రాజు బుధవారం రైల్వే కోడూరు వ్యవసాయ సలహా మండలి చైర్మన్ మాదినేని వెంకట రెడ్డి 108 వాహనాన్ని పిలిపించి, రైల్వే కోడూరు ప్రభుత్వ హాస్పిటల్ కు పంపించారు. బుధవారం హుటాహుటిన అక్కడికి చేరుకున్న కోడూరు వైసీపీ పట్టణ అధ్యక్షుడు సిహెచ్ రమేష్ బాబు అత్యవసర నిమిత్తమై తిరుపతి ఆసుపత్రి తరలించారు.

# ఉరి వేసుకుని యువకుడు ఆత్మ హత్య



**మదనపల్లి క్రైమ్ మేజర్‌న్యూస్ :** ఉరి వేసుకుని ఓ యువకుడు బల వన్మరణం చెందిన విషాదకర సంఘటన బుధవారం రాత్రి మదనపల్లి మండలంలో చోటుచేసుకుంది.పోలీసుల కథనం మేరకు.. మదనపల్లి మండలంలోని కోళ్ల బైలుపంచాయతీకట్లాటపల్లికిచెందిన చంద్రశేఖర్ రెడ్డి ఒక గానక కుమారుడు ఓం ప్రకాష్ రెడ్డి (23) కుటుంబ కలహాల కారణంగా ఇంట్లోనే ఉరి వేసుకుని ఆత్మహత్యాయత్నానికిపాల్పడ్డాడు.కుటుంబీకులుగమనించి అతన్ని జిల్లా ఆస్పత్రికితరలించగా,చికిత్సపొందుతూమృతిచెందాడు.సమాచారంఅందుకున్న మదనపల్లితాలూకాపోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# కుటుంబ కలహాలతో యువకుడు ఆత్మహత్యాయత్నం



**మదనపల్లి క్రైమ్ మేజర్‌న్యూస్ :** కుటుంబ కలహాలతో ఓ యువకుడు విషం తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు.ఈ సంఘటన గురువారం వేకువజామున తంబళ్లపల్లె మండలంలో చోటుచేసుకుంది. పోలీసుల కథనం.. స్థానిక బలకవారిపల్లెకు చెందిన మహమ్మద్ ఖాన్ (23) కుటుంబ కలహాలతో మనస్థాపం చెందిఇంట్లో ఉన్న విషం తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. తల్లిదండ్రులు గమనించి బాధితున్ని చికిత్స కోసం మదనపల్లె జిల్లా ఆసుపత్రికి తరలించి వైద్యం అందించారు. ఇంత ప్రాణ భయం తప్పి ప్రస్తుతం ఆ యువకుడు కోలుకుంటున్నాడు